Reg. No. 1118

విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 28-7-1944 No 101



ఫ్లారెన్సుపై మిత్ర విజృంభణ

30 మైళ్ల రంగంలో పురోగమనం

ఇటలీ, జూలై 26 : ఆష్టమనేన ఫ్లారెన్స్ ప్రాంతం మీదికి భారీ ప్రమాణంగా 30 మైళ్ల రంగంలో విజృంభిణ సాగిస్తోంది. అనేకవోట్ల మిత్రదళాలు దాదాపు 8 మైళ్లు పురోగమించెను. రెండో పెద్దరోడ్డు అనే మార్గంలో న్యూజీలాండు సైనికులు శత్రువును రెండు రోజులలో 5 మైళ్లు వెనుకకు నెట్టిరి. ఈ స్థలము మిత్ర అగ్రసేనలు ఫ్లారెన్సుకు 8 మైళ్ళ సమీపములో నున్నాయి.

ఆర్నో రంగంలో ఫ్లారెన్సు నైరుతిగా 18 మైళ్లలో యున్న సాన్‌రోమాకో, సాన్ మినియాటోలను పంచమసేన దళాలు ఆక్రమించెను. అప్పినైన్సులో ఆరెజ్జోకు నా, ఏడ్రియాటికు తీరానికి మధ్యనున్న ప్రదేశములో మరికొంత ప్రదేశమును మిత్ర బలాలు పట్టుకొన్నాయి.

ఆర్నో రక్షణశ్రేణిపై తాకిడి

లండను, జూలై 26 : గాతిక్ దుర్గ శ్రేణికి ముందరయుండే ప్రకృతి సిద్ధమైన ఆర్నోనది రక్షణశ్రేణి బలమును శోధించుటకు అమెరికనులు దాడులు ప్రారంభించారు. పైసా దక్షిణప్రాంతాల మీదకు పోస్తా ప్రదేశములమీదను జర్మనులు యింకా ఫిరంగి గుండ్లను గుప్పిస్తూనే యున్నారు. అయినప్పటికి మనవారు తమ స్థావరాలను అభివృద్ధిపరుచుకొనుటయేగాక, పైసా తూర్పున రెండు శత్రు తిరుగు దాడులనుకూడా భగ్నమొన్నారు.

(రాయిటరు)

"బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిష్ఠంభనమును పరిష్కరింప కోరుట లేదు"

ప్రభువులచర్య ఫలితంగా గాంధిజీ కేర్పడిన అనుమానం

"నే నెంత హృదయపూర్వకంగా ప్రయత్నించినా బ్రిటిష ప్రభుత్వంవారు అనుకూలంగా లేకుంటే నేనే చేయకలిగిందేమీ లేదు"

పంచగని, జూలై 26 : ప్రభువులసభలో జరిగిన చర్చవిషయమై గాంధిమహాత్ముని అభిప్రాయమడుగగా వారిట్లు చెప్పిరి :

"భారత సమస్యపై ప్రభువులసభలో జరిగిన చర్చను నేను శ్రద్ధగా చదివితిని. నాకు ఆశాభంగము కలిగినదని చెప్పక తప్పదు. మన్‌స్టరు ప్రభువు నా సూచనలను సరిగా సంగ్రహపరిచెను. నేను చాల నిర్మాణాత్మకమగు సూచన గావించితిని. ఇంతకంటె నిర్మాణాత్మకమగు సూచన దురూహ్యము. మిత్రభావమున చర్చలు జరుపుటకును, అధికారములో మార్పుచేయగల పరిక్రింగ్ కమిటీ సభ్యులనుచూడ అనుమతి యొసంగుటకును ప్రాతిపదికగా నైతము దానినంగీకరింపని యెడల ఎంత యిష్టము లేనివాడనైనను బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రతిష్ఠంభనమును న్యాయంగా పరిష్కరింప గోరుట లేదను నిర్ణయమునకు రాకతప్పదు. ప్రస్తుతస్థితి ప్రతిష్ఠంభనమునియే నేను భావించుచున్నాను. ప్రభుత్వమువారట్లు భావింపక పోవచ్చును.

సమస్యా పరిష్కారమునకు నే నెంత హృదయపూర్వకముగా ప్రయత్నించినను బ్రిటిషు ప్రభుత్వమువారు అనుకూలముగా లేనియెడల నేను చేయగలిగిన దేమియు లేదు. చర్చలో సాంఘిక విభేదముల విషయమై ప్రస్తావింపకుండిన యెడల చాల బాగుండెడిది దేశమునందలి యిరు పక్షములవారికి విభేదములు కలిగించు పాలకులను మూడవపక్షమున్నంతవరకు ఈ భేదములుండనే యుండును. యిదివర కెన్నిసారులో చెప్పితిని. ఇప్పుడుగూడ చెప్పుచున్నాను. నేను సత్యమని తలచినదానిని చెప్పితిని. ప్రస్తుత విషమపరిస్థితులలో నేను దానిని దాచజాలను.

అ. ప్రె.

చాంగ్-కై-షేక్, కమ్యూనిస్టుల అభిప్రాయభేదాల వివరణ

చైనా ప్రచారశాఖ మంత్రి ప్రకటన

చుంకింగ్, జూలై 26 : మార్షల్ చాంగ్-కై-షేక్, కమ్యూనిస్టులకు మధ్యగల తగాదా గురించి చైనా ప్రచారక శాఖా మంత్రి ఒక ప్రకటనలో ఈవిధంగా తెలియజేసెను. "మొదట సీయాన్‌లో ఇరుపక్షములకు రాయబారాలు ఆరంభమైనవి. చాంగ్-కై-షేక్ ఈ ప్రతిపాదనలుచేసెను. చైనా కమ్యూనిస్టు పార్టీ సక్రమసంఘంగా గుర్తింపబడును. కమ్యూనిస్టు 18 సైన్యం 4 విభాగాలు చేయబడి 12 డివిజన్లుగా ఏర్పాటుచేయబడును. దీనికి అనుబంధమైన రాజకీయ ప్రబోధక శాఖ, చైనాసైన్యంలోని ఇతర విభాగములందు జరిగే ప్రచారానికి అనుగుణంగా ప్రచారం చేయవలెను. షెన్సీ తాత్కాలిక ప్రభుత్వంక్రింద వుంటువచ్చిన పరిహార్దుమండలం చైనా మంత్రిమండలిఅధీనం క్రిందనే ఇకమీద వుంటుంది. కరెన్సీపద్ధతి విధింపులలో చైనాకంతకూ ఒకే పద్ధతి.

'రష్యా-పోలండ్ సంధి'

సంతకమైనది

లండన్, జూలై 27: మార్షల్ స్టాలిన్ సమక్షంలో, రష్యా ప్రభుత్వభవనంలో పోలిష్ దాస్యవిమోచన సంఘంతో సోవియట్ రష్యా చేసుకున్న ఒడంబడికపై సంతకాలు జరిగినవి.

ప్రజాపరిషత్తు కూడినపుడు అన్ని పార్టీలకు సమానమైన అంతస్థు వుంటుంది.

ఈ ప్రతిపాదనలకు కమ్యూనిస్టులుసమాధాన మీయలేదు. కాగా వేరుగా 17 కోర్కెల పట్టిక నొకదానిని సిద్ధంజేసి పంపినారు.

నార్మండీలో భయంకర శత్రుప్రతిఘటన

టిల్లీప్రాంతంలో మిత్రసేనల వెనుకంజ

లండన్, జూలై 26 : కేన్‌కు దక్షిణంగా నాల్గుమైళ్ల రంగంలో ఆరు నూరైనా, నూరు ఆరైనా మిత్రసేనలను మీరు ఒక్క అడుగైనా వెనుకకు వేయుటందా ప్రతిఘటించందని ఆజ్ఞ పించి మార్షల్ రోమెల్ తన కాల్బలదళాలను ప్రయోగిస్తున్నాడని టర్నీరంగంనుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

టిల్లీ కంపెనీవద్ద జర్మన్‌సేనల ఎదురుదాడుల ఉధృతానికి తట్టుకోలేక మిత్రసేనలు గ్రామ ఉత్తర పరిసరాలలోకి తిరోగమించ వలసివచ్చింది, కెనడియన్‌సేనల ప్లాటూన్లపై జర్మనులు ఈ ఉదయం అనేక ఎదురుదాడులు జరిపారు. వాటిని మిత్రసైనికులు తరిమివేయ గలిగారు, కెనడియన్‌సేనలు తీవ్రంగా పోరాడి పట్టువున్న వెరిర్స్‌పై జర్మనులు ఒక్కపోటు పొడిచారు గాని, లాభించలేదు.

అమెరికన్‌సేనల పురోగమనాన్ని అరికట్టడానికి జర్మనులు అతి భయంకరమైన ఫిరంగి కాల్పులు సాగిస్తున్నారు. సెయింట్‌లోరు తూర్పుగా యుద్ధం ప్రజ్వరిల్లింది. మొత్తంమీద యుద్ధ రంగమంతటా మిత్రపురోగమనం చాలా మందంగానే వుండక తప్పదని సుప్రీమ్‌కార్యాలయంలో అంటున్నారు, సెయింట్‌లోరు తూర్పుగావున్న మాంట్‌రాబల్‌పట్టణంలో మిత్రసేనలు ప్రవేశించినవి.

లండను, జులై 26: నార్మండీ పశ్చిమ భాగంలో యుద్ధరంగం విస్తరించినదనీ, మిత్రసేనలు క్రమేపి పురోగమిస్తున్నవనీ 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. ఓర్నీకి తూర్పుగా పురోగమిస్తున్న మిత్రసేనలు కేన్‌కు ఆగ్నేయంగా వున్న మైదానంలో ప్రవేశించకుండా చేయడానికి జర్మనులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఈప్రాంతంలోకి జర్మనులు అదనపు బలాలను సైతం తెచ్చారు. ఒకచోట శత్రుసేనలు జరిపిన తీవ్రమైనఎదురుదాడులు తిరిమివేయబడినవి.

ఓర్నెనదిపైగా విజృంభించి ఆక్రమించుకొన్న భూభాగాన్ని చాలావరకు బ్రిటిష్‌సేనలు ఖాళీచేయవలసి వచ్చిందని నార్మండీ రంగంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. 112 వ కొండ ఎవెర్సీకి ఈశాన్యంగావున్న 113వ కొండ జర్మనుల చేతులలోనే వున్నవి. ఎవ్రేక్స్, ఎవెర్సీపట్టణాలుకూడా స్థిరంగా జర్మనుల చేతులలోనే వున్నవి. ఓర్నీ తూర్పు ఒడ్డునవున్న మెదర్ ఓర్నీ అనే గ్రామంలో జర్మనులు తిరిగి పెద్దఎత్తున ప్రవేశించారు. కెనడియన్‌సేనలు ఈగ్రామంలో ముందు ప్రవేశించినవిగాని, జర్మన్ ఫిరంగి కాల్పుల ధాటికి తట్టుకోలేక తిరోగమించడం జరిగింది. టిల్లీ లాకంపెనీ ప్రాంతంలో కూడా పరిస్థితి ఇంచుమించు ఇదే విధంగా వున్నది. మిత్రసేనలు ఈపట్టణంలోకూడా ప్రవేశించడం జర్మన్ భయంకరమైన బాంబులవర్షానికీ, ఫిరంగి కాల్పులకు తాళుకోలేక ఖాళీ చేయడం సంభవించింది. మొట్టమొదట స్థానాలు లభ్యమైనవో ఆస్థానాలు

2 వ పేజీ చూడుడు

శత్రుసంహారం

బర్మారంగంలో జయప్రదంగా సాగుతోంది

క్యాండి జులై 26 ; ఆగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటన యిలా తెలుపుతోంది. పాలెల్‌టామూరోడులోని శత్రు రక్షణ మిత్రబలాల ధాటికి నిలువలేక తొందరగా ధ్వంసమవుచున్నవి. పాలెల్‌కు 8 మైళ్ల దూరములో గల టెగ్నోపాల్‌వద్ద శత్రువుకు ఆపారనష్టాలు సంభవిస్తున్నవి. టిడ్డింరోడులో శత్రువు ఫిరంగులు కాలుస్తూన్నప్పటికి మనదళాలు బోర్బంగ్ ఆవలగా యింఫాల్ నుండి 32 మైళ్లవరకు ముందుకు వెళ్లాయి. ఇంఫాల్ తూర్పుగా శత్రువు అక్కడి అడవి ప్రదేశములో రోడు అడ్డంకులను ఎక్కువచేసి ప్రతిఘటనను బలపరచియున్నాడు. మిట్కినా వీధులలో తీవ్ర పోరాటం ఫలితంగా మిత్రబలాలు కొన్ని కొత్తస్థలములు పట్టుకొన్నాయి.

అ. ప్రె

లండను, జూలై 26 : సోవియటు విజయపరంపరను అభినందిస్తూ, ఇదే సామ్రాజ్యపీడిత మానవకోటి కంతకూ ముక్తి ప్రదాయకమని పేర్కొంటూ సింహళ సోషలిస్టుపార్టీ పంపిన సందేశాన్ని రష్యారాయబారి నేడిక్కడ ఒక సభలో చదివి వినిపించాడు.

నవజీవన్ ముద్రణాలయ భవనము

జీవన్‌జీ దేశాయిగారు వశపరుచుకొనిరి

అహమదాబాదు, జూలై 26 : నవజీవన్ ముద్రణాలయమునకు గాంధిమహాత్ముడు నవజీవన్ ట్రస్టుసేర్పరిచియుండిరి ఈట్రస్టు కార్యదర్శియు మేనేజరునగు జీవన్‌జీ దేశాయిగారు జిల్లా మేజిస్ట్రేటుకు లేఖ వ్రాసినమీదట నవజీవన్ ముద్రణాలయము వున్న భవనమును వశపరుచుకొనిరి.

(అ. ప్రె)

నెలాఖరున జర్మనీ ప్రవేశం

సోవియట్‌సేనల అద్వితీయ పురోగమనం

నార్వానగరం రష్యన్‌సేనల వశమైనది

మాస్కో, జులై 26: సోవియటు దళాలు నార్వాను ఆక్రమించాయని మార్షల్ స్టాలిన్ ప్రకటన చెబుతోంది. ఎస్టోనియా మార్గంలో రక్షణశిబిరంగా నుండిన యీ పట్టణాన్ని లెనిన్‌గ్రాడ్ రంగంలోని సోవియటు దళాలు పట్టుకొన్నవి. ఇది ఎస్టోనియా సరిహద్దుకు 7 మైళ్ల పశ్చిమంగా కలదు. ఎస్టోనియాయందు రష్యనులకైవశమైన స్థలాలలో యిది మొదటి పెద్దపట్టణం.

డెంబ్లిన్ పతనం

విస్చులానదీ తీరమున యుండే డెంబ్లిన్ పట్టణాన్నికూడా రష్యనులు ఆక్రమించారని యింకోప్రకటన తెలుపుతోంది. ఈ బలీయమైన శత్రుస్థావరంపై సోవియటు దళాలు ఉగ్రముగా దెబ్బతీసి విజయం సాధించుకొనెను.

బ్రహ్మాండమైన యుద్ధాలు సాగుచున్నవి

ఎర్రసైన్యం విస్చులానదిని దాటివచ్చినది. బ్రియాలిస్టాక్ పట్టణ, తా పట్టణ బ్రహ్మాండమైన 2 యుద్ధాలు కడు ముమ్మరంగా సాగుచున్నది. తూర్పుప్రష్యా ముఖద్వారమగు బియాలిస్టాక్ సైనికమెనర్పు కొనుటకు రష్యనులు అసంఖ్యాకమైన శతఘ్నులు, టాంకులు తదితర రకాల యుద్ధసామగ్రులు వాడుచున్నారు. తావద్ద చుట్టుముట్టబడిన జర్మనులపై యేకధాటిగా అగ్నిగోళములు గుప్పింపబడుచున్నవి. వారు అక్కడి ఛావువైనా సిద్ధంకావాలి, లేదా లొంగియైనా పోవాలి. ఫ్రెజెర్‌లో శిబిరానికి 30 మైళ్ల దూరములో రష్యను దళాలు చేరియున్నవి. అక్కడి రహదారుల కూడలిస్థలమగు సాంబర్ అను పట్టణానికి ఉపద్రవం హెచ్చినది.

మధ్య రంగంలో వార్సావైపు పెట్లుచున్న దళాలు వార్సామీదికి అతి తొందరగా కమ్ముకొనివస్తున్నయి దీని మూలాన వైస్టులిటావుస్కువద్ద శత్రుర వాహనమార్గాలకు ఉపద్రవం హెచ్చింది.

జెకోస్లావకియా వైపు కొత్త విజృంభణ

దక్షిణరంగాన మార్షల్ కోనివు సేనలు స్లానిస్లావు పొలి మేరలలోనుండే రక్షణలపై దెబ్బతీస్తున్నయి. జెకోస్లావకియా వైపు కాల్పేతియనుల మీదికి కొనివుసేనలు కొత్తదాడులు సాగిస్తున్నాయని జర్మను ప్రకటన తెలుపుతోంది. బాల్టిక్ రంగాన కూడా సోవియట్లు ఉగ్రముగా విజృంభిస్తున్నారని అదే ప్రకటన చెబుతోంది.

సోవియట్లు రీచ్ ప్రదేశంలో త్వరలో ప్రవేశింపమన్నారు

తూర్పుప్రష్యావైపు సోవియటు పురోగమనం అత్యంతవేగంతో సాగుచున్నందున అనతికాలంలోనే సోవియట్లు రీచ్ ప్రదేశంలో ప్రవేశింప గల్గుదురనే ఆశతో అట్టి ప్రథమ ప్రవేశమును ఫిల్మి తీయటానికి అనేకులు వేచియున్నారు.

కోపెన్‌హెగ్ యీరాజ్యమున పన్నులు మరొకదాడి ప్రారంభించారని జర్మను వార్తాసంఘం ప్రకటించెను. రాయిటరు.

'కరువు, కరువని అనకండి బాబూ!'

పత్రికలకు ఆహారశాఖా సభ్యుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 26 : గ్రిగొరికమిటీ నిర్ణయించిన 15 లక్షల టన్నుల ఆహార ధాన్యం దిగుమతులద్వారా తప్పక చేకూరవలెననీ, లేకపోతే తాము దేశంలో ఏర్పడగల పరిస్థితికి బాధ్యత వహింపజాలమనీ ఘంటాఘోషంగా బ్రిటిషు ప్రభుత్వానికి తెలియజేసినట్లు నేడు ఆహారశాఖాసభ్యులు శ్రీ వాస్తవగారు పత్రికా ప్రతినిధుల సభలో తెలియజేశారు. గత సంవత్సరం కంటె, బెంగాలు దేశంలో పరిస్థితి లో అభివృద్ధి వుండగలదని తమకు భరోసా కలిగిందని ఆయన ప్రకటించారు.

ఈ ఆశకు గల కారణములను ఆహార సభ్యుడు ఇలా వివరించారు. "పంట కొంత దేశంలోవున్నది. వైతు ఎల్లకాలం తన పంటను తనవద్దనే వుంచుకోలేదు. అత్యవసర సమయాల్లో కర్తవ్యాన్ని తెలుసుకున్న సురక్షితులైన అనభవజ్ఞులైన ఉద్యోగబృందం ఏర్పడివున్నది కలకత్తా పోయిన సంవత్సరం అగాధంగా వుండెను. అటు వంటిచోట ఇప్పుడు పూర్తిగా రేషనింగ్ అమలుజరుగుచున్నది. సప్లయిలు, వాటి పంపకంపరిపాలకవర్గ అధీనంలోకివచ్చినవి.

పత్రికలకు మనవి

"ఘోరం, ఘోరం అని పత్రికలు చేసే విపరీత ఆందోళనలవల్ల కడకు అదే సంభవం కావచ్చును. అందువేత మీరు (పత్రికలు) నాకు తోడ్పడెదరని ఆశిస్తున్నాను. నిజమే, కొన్నిచోట్ల ఇంకా పరిస్థితి విషమంగానే వున్నది, కాదనను. సర్దుబాటు చేయడానికి ప్రయత్నించేస్తున్నాము. ఇంతలోగా కరువు, కరువని మీరు గద్దోలు పెడితిరా, మీ ఆర్భాటం మూలాన కరువే కలగవచ్చును."

మీ ఆమోదాన్ని రద్దు చేసుకోండి

గాంధీజీకి డా॥ ముఖర్జీ లేఖ

పంచగని, జూలై 26: మత పరిష్కారానికి గాంధీజీ ఇచ్చిన ఆమోదంపై బెంగాల్‌లో ఏర్పడిన ప్రతికూలభావాలనుగూర్చి డా॥ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీగారు ఒక వుత్తరాన్ని మహాత్మునికి వ్రాశారు. మీ రవలంబించిన ఈవైఖరి చాలా అనర్థదాయకం. జిన్నాగారు ఇంకా కొమ్మెక్కి కూర్చుంటాడు. మత పరిష్కారం సాధ్యం కాదు. గనుక ఈ పరిష్కారానికి మీ ఆమోదాన్ని రద్దుచేసుకోండి"అని విజ్ఞప్తి చేశారు.

చర్చిల్ పాల్గొనడు

లండన్, జూలై 26: శుక్రవారం నాటి ఇండియా డిబేట్ (చర్చ)లో ప్రధాన మంత్రి పాల్గొనడనీ, ఇండియా మంత్రి ఎమెరీయే సారథ్యం వహిస్తాడనే తెలుస్తున్నది.

రాయిటరు

"యుద్ధంలో నూత్న పరిణతికి దారితీసే కొత్త ఆయుధాలు జర్మనీ తయారుచేస్తున్నది"

హిట్లర్‌పై హత్యాప్రయత్నం: గోబెల్స్ వివరణ

లండను, జూలై 26 : జర్మనీలో సర్వబల సమీకరణకై రైష్‌ప్రభుత్వం తరఫున ధర్మకర్తగా నియమితుడైన జర్మన్ ప్రచారకశాఖా మంత్రి డాక్టరు గోబెల్స్ రేడియోలో ఈ కిందిరీతిగా ప్రసంగించాడు:

"నాజీ నియంతను ప్రాణాపాయం నుంచి భగవంతుడే కాపాడాడు. రాక్షస తుల్యమైన కుట్ర జరిగినప్పటికీ, భగవంతుడు ఒక కంట కనిపెట్టేవున్నాడు. ప్రారంభించిన కార్యక్రమాన్ని జయప్రదంగా మన నియంత పూర్తిచేయాలన్నదే భగవదేచ్ఛ అనడానికి అతడికి ప్రాణాపాయం తప్పడమే ప్రబల నిదర్శనం. దేశద్రోహుల ముఠా ఒకటి హిట్లర్‌పై ఈ హత్యాప్రయత్నాన్ని 20-వ తేదీ సాయంత్రం నాలుగ్గంటలకు జరిపింది. హత్యాయత్నం చేసిన కర్నల్ స్టాఫెన్‌బర్గు బెర్లినుకు విమానంలో వచ్చి హిట్లరు హతుడైనాడనీ, కుట్రదారులు యథేచ్ఛగా వర్తించడానికి ఇదే సమయమనీ ఒక తప్పుడు వార్తను ప్రచారం చేశాడు. బెర్లిను రక్షకదళాలలో ప్రాణాలు సైతం లెక్కించి పనిచేసే నేవల్ సోపులిస్టులు వున్నారనే విషయం ఈ కుట్రదారులు అవగాహన చేసుకోలేదు. బెర్లిను రక్షకసైన్యాధిపతి ఇటనే నా వద్దకు వచ్చాడు. అప్పటికి కుట్ర ప్రారంభమై ఒకగంటసేపైంది. పూర్తిగా సమసికూడా పోయింది. పూర్తిగా కుట్రదారులందరినీ పట్టుకొని, హతమార్చవలసిందని

2 వ పేజీ చూడుడు

జర్మన్లశక్తి ఇంకా శిథిలం కాలేదు

స్టిమ్సన్ హెచ్చరిక

వాషింగ్‌టను, జూలై 26 : యుద్ధరంగ పర్యటనంచేసి తిరిగివచ్చిన అమెరికా యుద్ధమంత్రి స్టిమ్సన్ శత్రుస్థితిని ఇట్లు వివరించెను : "శత్రువర్గములందు సైన్యంలో, ప్రజలలో గొప్ప అలజడికలిగింది. అనుమానములు మెండైనవి. ఐనప్పటికీ శత్రుసైనికశక్తి శిథిలంకాలేదు. నేర్పుతో, మొండిగా శత్రుబలములు భయంకర సంగ్రామంలో నిరోధం సాగిస్తూనే వున్నవి"

జపాన్ రాజీకి ప్రయత్నించుటలేదు

నూతన ప్రభుత్వమేర్పడినా మార్పు వుండదు

న్యూయార్కు, జూలై 24 : జపాన్‌లోని కొత్త ప్రభుత్వం ఇంకా సైనికముఠాల చేతుల్లోనే వుంది. పట్టుచి వరదాకా పోరాడాలనే వీరి మతం అంటూ జపాన్‌లో చాలాకాలం అమెరికన్ పత్రికలకు విలేఖరిగా యున్న విల్‌ఫ్రెడ్ ఫ్లీషర్‌గారు నేడొక బ్రాడ్‌కాస్టులో చెప్పారు.

ఆయన ఇంకా ఇలాచెప్పారు "జపాన్ సేనకు, నౌకాదళానికి మధ్య కొంతతగాదా ఉన్నట్టు కన్పించుతుంది. ఈ తగాదాలో చివరకు నౌకాదళం వారే గెలుపొందినారు. ఈ కొత్త మంత్రివర్గ నిర్మాణంలో నౌకాదళానికే హెచ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది.

"ఇంతవరకూ, జపాన్ నౌకాదళం సైనిక సర్వులలో సహాయకారిగా మాత్రమే వుంటూవచ్చింది. మిడ్వేయుద్ధం తరువాత జపాన్ నౌకాదళం ఎలాంటి చర్యా తీసుకోలేదు. అందుకు కారణం టోజో ప్రధానమంత్రిగా సర్వసేనాధిగా ఉంటమే కావచ్చు.

"మరో విషయంకూడా నేను స్పష్టచేయ దల్చుకున్నాను. హిట్లర్ ముస్సోలినీలవలె టోజోకు సర్వాధికారం ఎన్నడూ లేదు. జపాన్ ను నడుపుతూవున్న ఒక చిన్న ముఠా కాయన మాటకాదు. పదవి తొలగింపబడుటచే ఆయన స్థానే ఆచిన్న ముఠానుండి ఎన్నుకోబడిన అతను టోజో నిలిపిన దగ్గర్నుంచి తిరిగి వ్యవహారాన్ని ప్రారంభించుతాడు ఎలాంటి మార్పూ వుండదు. సంధికొరకు జపాన్ ప్రయత్నించునన్నదనువిశ్వాసానికి ఆధారాలు ఏమీలేవు సరిగదా తన రక్షణను బలపర్చుకోడానికి బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేస్తోంది.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక ప్రెగ్నాల్ సీసాలో 7మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
పి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఆ దగ్గు నివారించుకొనుము

ఏమాత్రం దగ్గు గోచరించినా దాన్ని ఆపుకోగూడదు. అదగ్గు, రొమ్ముపిడికిలువల్లగాని, క్షయవల్లగాని, గొంతు నొప్పివల్లగాని, యేకారణంచేత కలిగినప్పటికీ, దాన్ని నిరపాయంగాను, శీఘ్రంగాను, కష్టం లేకుండానున్ను నివారించుటకు వాడవలసినది

టుసనాల్
TUSSANOL
COUGH SYRUP

MARTIN & HARRIS, LTD.

T4

కావలెను

మా ఎం. ఓ. పి. మరియు హార్డ్ గుండలకు యేజంట్లు, కాంట్రాక్టరులు కావలెను. వివరములకు:—

J SMITH & CO.,
Barai Khali (Dacca) Bengal.

నోటీసు

బెజవాడ డి॥ ము॥ కోర్టులో
O. S. 137/1943 O. A. 1332/1944

వాది:—నంబార లక్ష్మీ నర్సమ్మ,

ప్రతివాదులు:—(1) గోకెడ అప్పల నర్సమ్మ, (2) మునగాల రెడ్డెమ్మ.

ఈ నెలబరులో సైకిల్ డిక్రీ పిటిషన్ పై 1-వ ప్రతివాది నోటీసు నిమిత్తం 5-8-44 తేదీకి వాయిదాపడివున్నది. ఇదరు తేదీకి 1-వ ప్రతివాది హాజరై ఆక్షేపణలు తెలుపుకొనని యెడల పరోక్షమందు విచారణ కాబడునని తెలియజేయడమైనది.

దాసు శ్రీరాములు, బి.ఏ., బి.ఎల్.,
అడ్వొకేటు, బెజవాడ.

ప్రకటన

మద్రాసు టెక్స్టుబుక్కు కమిటీ వారిచే ఆంధ్రావుకాబడి మద్రాసు ప్రెసిడెన్సీ చాలాడిల్లాల ఎలిమెంటరీ, సెకండరీ, మ్యునిసిపాలిటి, ఎయిడెడ్ స్కూలులలో సర్క్యులేషన్ లోయున్న నాభర్త లేటు వేలూరి సత్యనారాయణగారిచే రచించబడిన 3, 4, 5 తరగతుల హిందూదేశచరిత్రలు నా వద్ద క్రయమునకు సిద్ధముగా యున్నవి.

గౌన వలయు దేశాభిమాన పూర్వక దయార్ద్రహృదయులు లందరు యీక్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొని నాకు దోహద మొసంగ ప్రార్థన.

వేలూరి పార్వతమ్మ
(లేటు వేలూరి సత్యనారాయణగారిభార్య.)
C/o ములగలేటి చంద్రయ్యగారు,
గుడివాడ, కృష్ణాజిల్లా.

వేలము నోటీసు

ఇందువల్ల సకలజనులకు తెలియ చేయడం ఏమనగా చిత్తూరుజిల్లా పుత్తూరు గ్రామం కాపురస్తులు K M. R. సుందర రాజు శెట్టిగారు కర్నూలుజిల్లా డోన్ తాలూకా డోనుగ్రామం నివాసమెట్ల బాలనాగప్ప తావున 29-4-44 తేదీన రు 4,196-4-3 క 249 సంచులు మిర్చి ఖరీదుచేసి అందుపైకి రు 256 4-0 అడ్వాన్సు యిచ్చి మిగతా క్రయధనం ఎన్నిసార్లు తగాదా చేసినప్పటికీ ఇష్టవచనం సదరు మిర్చిని 28-7-44 తేదీన సాయంత్రం 4 గంటలకు డోన్ గ్రామం మెయినుబజారులో యూలం వేయబడును. కావలసినవారు వచ్చి సవాలుచేయవచ్చును.

(Sd.) N. బాలనాగప్ప.

బహుమానము

నా కుమారుడు, జానపాటి శంకరయ్య అను 13 సం॥లవాడు ఎక్కడనో పరారుఅయినాడు. అతనిజాడ తెలియజేసిన వారికి నా యథాశక్తి బహుమానము యిచ్చెదను.

చామనచాయ, తలమీద కుడివైపు చెవికిపైగా గాయపుమచ్చఉండును. 3 అడుగులు యెత్తు. సెమ్మదిగా, మెద్దుమాటలు మాట్లాడును. అమాయికుడుగా యుండును.

జానపాటి సూర్యనారాయణ,
C/o చింతలపాటి పింకచేశ్వర్లు, చీరాల.

ఏ వయసులో నైనా అజీర్ణము కడుపులోని అన్ని జబ్బులకు నిరపాయకరమైనది

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర్

70 యేండ్లకుపైగా పేరొందినది.

4 ఔన్సులు
10 ఔన్సులు
సీసాలలో
దొరకును.

కెమిస్టులందరివద్దను బజారులలోను దొరకును.

ఆంధ్రపత్రిక

చందా వివరాలు

ఆదివారంపత్రికతో సహా

సంవత్సరానికి	రు 26-0-0
6 మాసాలకు	13-8-0
3 మాసాలకు	6-12-0
1 మాసానికి	2-4-0

వారపత్రిక లేకుండా

1 సంవత్సరం	రు 20-0-0
6 మాసాలకు	10-4-0
3 మాసాలకు	5-4-0
1 మాసానికి	1-12-0

వారపత్రికమాత్రం

1 సంవత్సరానికి	రు 6-0-0
6 మాసాలకు	3-8-0

చందాదారుల చందా మొత్తములో మిగులు ఈప్రకారం ఈనెల 20 వ తేదీనుంచీ సరిచేయబడును.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ శు॥ అష్టమి
1944 సం॥ జూలై 28 శుక్రవారం
శు॥ అ రా 11-50 స్వా రా 3-38 వర్జ్యం ఉ 7-49 మె 9-32 కు.
శు॥ నవమి జూలై 29 శనివారం
శు॥ న రా 12-38 విశా తె 5-1 వర్జ్యం ప 9-34 మె 11-16 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ శు॥ అష్టమి
శుక్రవారము

బ్రిటిషు ధోరణి

వేవెల్ ప్రభువు ఇటీవల చేసిన ఒకానొక ప్రకటనలో భారతదేశం యొక్క రాజకీయాభివృద్ధి కంటె ఆర్థికాభివృద్ధి ప్రధానమనిన్నీ, ప్రప్రధానమైన అట్టి ఆర్థికాభ్యుదయంకోసం కృషి జరగవలసివున్నదనిన్నీ తమప్రభుత్వవిధానాన్ని విశదీకరించారు. రాజకీయ స్వాతంత్ర్యమూ, ప్రజాప్రతినిధి ప్రభుత్వమూ లేనిది నిజమైన ఆర్థికాభ్యుదయం అసంభవమనీ, రాజ్యాంగాభివృద్ధిని వెనుకపెట్టి అమాయికులైన భారత ప్రజల కండ్లనీళ్లు తుడిచేటందుకు ఇదొకసాకు తప్ప, భారతీయుల ఆర్థిక క్షేమాభివృద్ధిని గురించి బ్రిటిషువారికి మనఃపూర్వకమైన సానుభూతిలేదనీ, బ్రిటిషు పరిపాలనా విధానంతో ఏ మాత్రం పరిచయం కలవారికైనా తేట తెల్లమే. భారత రాజ్యాంగాభివృద్ధికి బ్రిటిషుప్రభుత్వం ఎంతమాత్రం సుముఖంగా లేదని అనుక్షణమూ భారతీయులకు అవగతమౌతూనే వున్నది. ఆర్థిక వ్యవహారాల్లో సైతం బ్రిటిషువారవలంబించబూయ్యే విధానం ఇందుకు భిన్నం కాదని వర్తమాన పరిస్థితులవల్ల స్పష్టమౌతూ వుంది.

భారతదేశపు స్టర్లింగు నిలవ మొత్తాలను చెల్లించే విషయమై బ్రిటనుయొక్క బాధ్యతను గురించి తమకేవిధమైన ప్రసక్తిగానీ లేదని అమెరికాయందుజరిగిన ప్రపంచ ఆర్థికమహాసభవారన్నారు. పేరుకు ఈమహాసభ 44 దేశాల పేరిట జరిగినప్పటికీ, వాస్తవంలో తక్కిన దేశాల ప్రతినిధులంతా బ్రిటను, అమెరికాల చెప్పు చేతలలో మెలిగినవారే. అందుచేత బ్రిటను, అమెరికాల వరకు నెగ్గటంలోనూ, భారతప్రతినిధులు పరాభవం పొందటంలోనూ ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. ఈవిషయం ఇక బ్రిటను, భారతదేశాలవారుభయులూ తమలోతాము పరిష్కారం చేసుకోవలసిందే. ఇప్పటికే 800 కోట్లపై చిలుకు నిలవ తేలి, రానురాను వృద్ధి అవుతూ వుండే ఈ ద్రవ్యాన్ని భారతదేశం యొక్క పారిశ్రామికాభివృద్ధికి వినియోగించుకొనవచ్చునని ఆశించిన వారికి బ్రంటన్ వుడ్సు మహాసభ నిర్ణయం ఆశాభంగం కలిగించింది.

పారిశ్రామికంగా భారతదేశం యొక్క అధోగతిని తలపోసి తలపోసి, పారిశ్రామికాభ్యుదయం లేనిది భారతదేశ మెన్నటికిన్నీ ప్రపంచ రాజ్యాలలో సమున్నత స్థితికి రాలేదని విశ్వసించి, భారత పారిశ్రామికులు పలువురు చేరి, పారిశ్రామికాభివృద్ధికై 15 సంవత్సరాల ప్రణాళిక నొకదానిని తయారుచేశారు. ఈ ప్రణాళికను అమలుజరపటంవల్ల 15 సంవత్సరాల్లో భారత ప్రజల జీవిత ప్రమాణం మూడురెట్లు వృద్ధిఅవుతుందని వీరు అంచనా కట్టారు. భారతీయుల ఆర్థికక్షేమాన్ని ఆశించినమాటే నిజమైన పక్షంలో, బ్రిటిషుప్రభుత్వం ఈ ప్రణాళికను ఆమోదించి అందుకు తగిన ప్రోత్సాహం కలిగించి వుండవలసింది. అందుకుబదులు బ్రిటిషురాజ్యాంగవేత్తలూ, బ్రిటిషుపత్రికలూ, ఈప్రణాళికలో అనేక పొరసందులు కనిపెట్టి, అసలు స్కీమునే ఆక్షేపించ సాగారు. ప్రపంచ ఆర్థిక మహాసభలో ఇండియా స్టర్లింగు నిలవల పరిష్కార నిరాకరణ మొకవంకా, భారత పారిశ్రామికుల ప్రణాళికపై బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలొకవంకా- బ్రిటిషువారి రిక్త హస్తాలకిప్పటికీ రెండు నిదర్శనాలు చాలు. కాని, మొన్న ప్రభువులసభలో ఆహార చర్చపై ప్రసంగిస్తూ మన్ స్టర్ ప్రభువాడినమాటలు ఈ ప్రణాళిక విషయమై బ్రిటిషుప్రభుత్వంయొక్క చిత్తప్రవృత్తినికూడా బయట పెట్టినవి. భారత పారిశ్రామికుల ప్రణాళికను గురించి మన్ స్టర్ ప్రభువు ప్రత్యేకంగా తన అభిప్రాయాన్ని వెల్లడించకపోయినప్పటికీ, భారతదేశంయొక్క వ్యవసాయపు రాబడిని పెంపుచేసే విషయంలో ప్రభుత్వం బూనై పారిశ్రామికుల కేమాత్రం వెనుదీయటం లేదనీ వ్యవసాయాభివృద్ధికై వెయ్యికోట్లు వెచ్చించి పదిహేనేండ్లల్లో ఉత్పత్తిని రెట్టింపుచేయడం ప్రభుత్వం వారి వుద్దేశమనీ మన్ స్టర్ ప్రభువు ప్రకటించారు.

వ్యవసాయాభివృద్ధిని ఆశించని భారతీయు లుండరు. కాని, భారతదేశంయొక్క భవిష్యత్తు ఎక్కువగా పారిశ్రామికాభివృద్ధి పైనే ఆధారపడివున్నది. సత్వర మిది జరగవలెనని భారతీయులు కోరుతున్నారు. భారతపరిశ్రమలను ప్రోత్సహించక, భారతదేశాన్ని ప్రధానంగా వ్యావసాయిక దేశంగా వుంచటానికే ప్రభుత్వంవారింతవరకూ ప్రయత్నించారు. వ్యాపార దృష్ట్యా బ్రిటిషువారికీ పద్ధతి ఎంతో ఉపకరించి వుండవచ్చు. యుద్ధానంతరం కూడా ఇండియాను వ్యావసాయిక దేశంగానే వుంచి, పరిశ్రమాభివృద్ధిని వెనుకకు నెట్టవలెనే వుద్దేశం బ్రిటిషుప్రభుత్వం వారికున్నట్టు మన్ స్టర్ ప్రభువు ధోరణిలో ధ్వనిస్తూ వుంది. పోనుపోను ఈ ధోరణి మరింత స్పష్టంగాను, ప్రత్యక్షంగాను వెల్లడిగావచ్చు. కాబట్టి, మన్ స్టర్ ప్రభువుమాటలను హెచ్చరికగా గమనించి, భారతీయు లన్నిపక్షాల వారూ అప్రమత్తులై, భారతపారిశ్రామికాభ్యుదయానికి హాని జరగకుండా మూడటం అవసరం.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

సెనేట్ ఎన్నికలు

గుంటూరు, జూలై 26: రాబోవు సెనేటు ఎన్నికలకు ఆయా నియోజకవర్గముల నుండి ఈ క్రింది అభ్యర్థుల నామినేషనులు అంగీకరించబడినవి.

వోటరులకు బాటు కాగితాలు ఆగస్టు 1 వ తేదీన అందచేయబడును. 12 ఆగస్టు సాయంత్రం 4 గంటలలోపల తిరిగి పంపాలని రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు.

ప్రధానోపాధ్యాయుల నియోజకవర్గం (రెండుస్థానాలు)కు ఎ. లక్ష్మీనారాయణరావు, (యలమంచిలి) పి. యం. లూథర్ (ఉండి) ఎ. నారాయణమూర్తి (అనకాపల్లి) ఎ. రామకృష్ణరావు (గురజాల) వి. రామయ్య (బందరు) కె వి. సుబ్రహ్మణ్యం. (కావలి).

ఘనస్వాములు నియోజకవర్గం (రెండు స్థానాలు) రావుసుమారరాయ అప్పారావు (కాళహస్తి) యార్లగడ్డ రామనాథబాబు (కారంచేడు) పానుగంటి వెంకటశేషాచలపతి (చిత్తూరు).

భాషా నియోజకవర్గాలు (1 స్థానం) ఏ. తెలుగు ఎ. అరుణాచలశాస్త్రి (విజయనగరం) కె సుబ్బరామయ్య (తెనాలి).

బి. ఉర్దూ (1 స్థానం) మహమ్మద్ అబ్దుస్ సత్తారు (గుంటూరు) మహమ్మద్ అహమ్మద్ మొహిదీన్ (రాజమహేంద్రవరము).

ఆం॥ ది॥ సినేట్ ఎన్నికలు

పింగళి లక్ష్మీకాంతం మరుమూడవసారుగా తెలుగు, జరియా భాషల నియోజకవర్గాలనుండి పోటీ లేకుండా ఆం॥ వి॥ సెనేటుకు సభ్యులుగా ఎన్నుకోబడిరి.

యం. యస్. సి. పరీక్షా ఫలితాలు

(కె మి స్ట్రీ)

గుంటూరు: ఆంధ్ర విశ్వవిద్యాలయం యం. యస్ సి. పరీక్షలో ఈక్రింది రిజిస్టరు నెంబర్లు గల విద్యార్థులు కృతార్థులైరి.

మొదటి తరగతి : 239, 240

రెండవ తరగతి : 237, 238, 241.

బాపట్ల కమ్యూనిస్టుకు రూ 2 ల జరిమానా

బ్రేకులు, బెల్లు లేకుండా సైకిలు తొక్కినందుకు

బాపట్ల, జూలై 26: బాపట్ల కమ్యూనిస్టు చిరుకుల శేషశాస్త్రి సాయంత్రము 4 గం. సమయములో బ్రేకులు బెల్లు లేని 'మొండి' సైకిల్ త్రొక్కుతున్నాడన్న నేరముక్రింద బాపట్ల పోలీసువారిచే కేసు పెట్టబడినది. శేషశాస్త్రిగారు తనకు బెల్ బ్రేకులు లేని ఒక మొండిసైకిల్ యున్నదికాని దానిని తాను త్రొక్కక వెంట పెట్టుకొని వచ్చుచున్నానని డిఫెన్స్ పెట్టుకొనిరి. మేజిస్ట్రేటుగారు పై కేసు అంతేయం విచారించి రెండు రూపాయలు జరిమానా విధించిరి.

రెండవ రంగం

(1-వ పేజీ తరువాయి)

మాత్రం చెక్కుచెదరకుండా మిత్రసేనల అధీనంలోవున్నవని ఒకమిలిటరీ ఉద్యోగి ప్రకటిస్తున్నాడు.

మారిగ్నీ, పెయింట్ జిల్స్ పట్టణాలను పట్టు విడవకుండా అమెరికనులు తమ అధీనంలో వుంచుకో గలుగుతున్నారని, జర్మన్ ప్రధాన రక్షణ శ్రేణి నీ, పెయింట్ లోకు పశ్చిమంగావున్న రక్షణ శ్రేణిలో కొన్నిచోట్ల అమెరికనులు గండ్లు కొట్టారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. అమెరికన్ సేనలకు వశమైన పెయింట్ జిల్స్ పెయింట్ లోకు పశ్చిమంగా మూడున్నరమైళ్ల దూరంలో వున్నది. మారిగ్నీ పెయింట్ జిల్స్ కు ఇంకా మూడుమైళ్లు పడమటగా వున్నది.

అమెరికన్ విజృంభణ

పెయింట్ లోకు పశ్చిమంగా దాదాపు 40 మైళ్ల వెడల్పున విజృంభించిన అమెరికన్ సేనలు జర్మన్ శ్రేణులలోకి మూడు మైళ్లవరకు చొచ్చుకు పోగలిగినవి.

జర్మన్ ప్రకటన

కేన్-ఫలెయిసీ రస్తామీదవున్న జర్మన్ స్థానాలలోకి మిత్రసేనలు చొచ్చుకు రాగలిగినవని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది. గండు విస్తరించకుండా చూసుకుంటూ, నాజీసేనలు మధ్యాహ్నానికి ఎదురుదాడి జరుపగలిగినవట. పెయింట్ లోకు వాయవ్యంగావున్న జర్మన్ రక్షణలనుకూడా మిత్రసేనలు ఛేదించి, లోపెర్స్ రస్తాను ఆనేకచోట్ల దాటగలిగిన పని కూడా జర్మన్ ప్రకటన తెలుపుతున్నది.

కామాంట్రాక్-ఫ్రీహార్ కోర్టుకు మధ్యవున్న ప్రాంతంద్వారా జర్మనులు తూర్పు దిశకు తిరలిపోతున్నట్లు మిత్రపక్షాలకన్పర్యలవల్ల తెలియవచ్చింది. మేంసర్-ఓర్నీ వద్ద, టిల్లీలాంకపేనీవద్ద తీవ్రమైన యుద్ధం జరుగుతున్నది.

20-వ తేది నాటి సూర్యగ్రహణం

(పట్టు 9 గం. 32 ని.)



(విడుపు 1 గం. 6 ని.)

గోబెల్స్ హెచ్చరిక

1-వ పేజీ తరువాయి

హిట్లరు ఆజ్ఞాపించాడు. బెర్లిను రక్షక దళాలవారు కుట్రవార్తలను విని ఇదివరలో ఎన్నడు కనివిని ఎరుగనంతటి ఆగ్రహాన్ని కనబరిచారు. విద్రోహుల నందరినీ తామే దుంపనాశనం చేయాలనీ, ఆ ప్రతిజ్ఞ తమకే దక్కాలనీ పంతం పట్టారు. సేనాధిపతుల సహాయంతో కుట్రదారులను రూపు మాపడం చకచకా జరిగిపోయింది. జర్మనీ అంతా ఏకమై ఈ కుట్రదారులపై విరుచుకు పడి, వారి నామరూపాలు లేకుండా చేసింది. పదినుంచి విరమించిన ఒక జర్మన్ సేనాని పౌర పరిపాలనాధికారాన్ని స్వీకరించాలనీ, రవ్యన్ రంగంలో పిరికి పందగా తిరోగమనం సాగించిన మరొక సేనాని జర్మన్ సర్వసైన్యాధిపత్యం స్వీకరించాలనీ ఈ కుట్రదారులు నిర్ణయించుకున్నారు. కాంటు స్టాఫెన్ బర్గుకు రాజకీయాలతో సంబంధంవున్నది. ఇతడికి తోడుగా ఇంకా మరి కొందరు కూడా వున్నారు. ఎక్కడ వున్నవారిని అక్కడే కోర్టు మార్షలువిచారణ జరిపి మరణ దండనలను అమలు జరిపాము.

బ్రిటనులో తయారైన బాంబే హిట్లరు హత్యాప్రయత్నంలో ఉపయోగించబడిందనే విషయం మాత్రం నిజం. నేరస్థుడికి బ్రిటిషు ధనికవర్గాలతో సంబంధం వున్నది. బడోలియో లాంటి వ్యక్తులను తయారు చేయాలని మిత్రజార్యాలు ఆశిస్తే, జర్మనీలో ఆ పప్పు ఉడకదు. జర్మన్ సేనలను నాజీయింతపట్ల విశ్వాసరహితంగా చేయాలని ఉద్దేశించే ఈకుట్ర జరిపారు. ఈ జర్మన్ సేనలన్నిటినీ తమకుట్రలోవినియోగించుకోవాలన్నదికూడా వీరి ఉద్దేశం. బెర్లిను రక్షణ దళాలకు వీరుప్రభుత్వభవనాలను వశపరుచుకోవలసిందని ఆజ్ఞాపించారు. స్టాఫెన్ బర్గు బాంబును ఒక చిన్న పెట్టెలో పెట్టుకుని సమావేశ స్థలంలోకి రాగలిగాడు. ఆ బాంబును అతడు హిట్లర్ పాదాలవరకు పెట్టగలిగాడు. ప్రమాద నియంతను రక్షించే భారాన్ని భగవంతుడు తనపైనే వేసుకున్నాడు. సమావేశానికి హాజరైన ఇతరులందరూ బాంబు ప్రేలుడువల్ల కిటికీలలో నుంచి కిందికి పడిపోయారు. వాళ్ల వాళ్ల యూనిఫారములన్నీ చిరిగిపోయాయి. బాంబు పేలినప్పటికి గదిలో ఏ మాత్రం మారని స్థలం ఒకే ఒకటి వున్నది. అదే మననియంత నిలుచునివున్న స్థలం. హిట్లర్ మహాయోధుడు మాదిరిగా వైశాలిక చర్యను, వృత్యుత్యును కూడా ధిక్కరించి నిల్వగలిగాడు. మనం తిరిగి స్వేచ్ఛా వాయువులను పీల్చేటట్టు, ఇట్టి చిక్కులన్నిటినీ యెదుర్కొని గట్టెక్కాలి. జర్మనీపై జరుగుతున్న మిత్రదాడులు మన పరిక్రమలకు ఏ మాత్రం ప్రమాదకరమైన నష్టాన్ని కలిగించడం లేదు.

జర్మనీ అసలుయుద్ధాన్ని ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నదని శత్రువులు తెలుసుకుంటే, వారికి తప్పక మనస్తాపం కలుగుతుంది. యుద్ధగమన వైఖరే పూర్తిగా మార్చివేయబడుతుంది. శత్రువుకు తాత్కాలికంగా సాంకేతిక బాధాకృత వుంటే వుండవచ్చు. యుద్ధనిర్వహణకు అవసరమైన ప్రత్యేక విధానాలను జర్మనులు ఉపయోగిస్తూనే వున్నారు. కొత్త సంఘటనల ద్వారా, ప్రమత్తంగావున్న శత్రువులను జర్మనులు తికమక పరచగలరు. ఈ సంఘటనలు సంభవించడానికి ఇక ఎంతో కాలం పట్టదు. ప్రత్యేక పరికరాల ఉత్పత్తి సాగుతున్నది. ఇటువల నేను కొన్ని జర్మను ఆయుధాలను చూస్తుంటే, నా గుండె తిత్తిల్లింది. కొంచం సేపు గుండె ఆపలు నిలచిపోయింది కూడా! యుద్ధాన్ని నూతన పంథాలలో జరపడం మా కర్తవ్యం. మా నియంతకు ప్రాణభీతి పెట్టి భగవంతుడు తన కటాక్షాన్ని సాఫల్యకరించాడు. విజయ సాధనకోసం కృషిచేయండని మమ్మల్ని ప్రోత్సహించడమే ఈభగవత్కటాక్షంలోని ఉద్దేశం. అంచేత, విజయాన్ని సాధిద్దాం."

ప్రతిష్టంభనమును అంత మొందింపవలె

మహాత్ముని సూచనలు రాయబారములకు చక్కని ప్రాతిపదిక

పూనా, జూలై 26: బొంబాయి మాజీ ప్రధాని శ్రీ బి. జి. ఖేరుగారు నేటిమధ్యాహ్నము పంచగనినుండి యిచ్చటికి వచ్చిరి. ఆయన యిచ్చటికి వచ్చినతరువాత పూనా కాంగ్రెస్ ప్రముఖులసభ జరిగెను. రాజకీయ పరిస్థితులను గూర్చియు ప్రతిష్టంభన పరిష్కారము విషయమై యిటీవల గాంధిగారు గావించిన ప్రకటనలను గూర్చియు తాను మహాత్మునితో గావించిన సంభాషణలను శ్రీ ఖేరుగారు సభాసదులకు కలిగించిరి. రేపు ఉదయము ఖేరుగారు బొంబాయి బయలుదేరి వెళ్లెదరు.

పంచగని, జూలై 26: శ్రీ బి. జి. ఖేరుగారు నేడు బొంబాయి బయలుదేరి వెళ్లిరి.

ఇచ్చట నుండగా శ్రీ ఖేరుగారు రాజకీయ పరిస్థితులను గూర్చియు, ముఖ్యముగా ప్రతిష్టంభనా పరిష్కారమునకై యిటీవల గాంధిగారు గావించిన ప్రకటనలను గూర్చియు మహాత్మునితో దీర్ఘముగా సంభాషణలు జరిపిరి. మహాత్ముని ప్రకటనలను, సూచనలను చర్చించుటకుగాను బొంబాయి ఎసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఖేరుగారు ఆగస్టు మూడవ వారములో పార్టీ సభ్యుల సభనొకదానిని సమావేశపరచెదరు. బొంబాయి రాష్ట్ర ప్రజలను గాంధిసూచనలకు అనుకూలముగా చేయుట కనువగు మార్గములను పార్టీసభవారు చర్చించెదరని తెలియుచున్నది.

రాయబారమునకు చక్కని ప్రాతిపదిక

పత్రికా ప్రతినిధులతో సంభాషించుచు బి. జి. ఖేరుగారు చిట్లు చెప్పిరి:

గత వారం నేను విడుదలయైనవాటినుండి బొంబాయి, మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులను, ఇతర పార్టీల నాయకులను కలిసికొని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల విషయమై వారి అభిప్రాయములను తెలిసికొంటిని. నేను కలిసికొని మాట్లాడినవారందరు ప్రతిష్టంభనమును వెంటనే పరిష్కరింపవలసి యున్నదనియు, దేశమునందలి యున్నదనియు, సామాన్య రాజకీయ కార్యక్రమము యథాపూర్వముగా జరుగునట్లు చూడవలెననియు అభిప్రాయము తెలిబుచ్చిరి. గాంధిగారి సూచనలు రాయబారములకు చక్కని ప్రాతిపదికగా నున్నవి. ప్రభుత్వమువారితోను, సాంఘిక సమస్యలైనను నిరాలస్యముగా ఒడంబడికకు రావలెను. ప్రజలకు సంపూర్ణ విశ్వాసమున్న ప్రజాప్రతినిధి ప్రభుత్వ మేర్పడినప్పు ఆహారసమస్య మున్నగు నవనే సమస్యలు పరిష్కారము కావలెను.

మదరాసు నగర వ్యాపారస్థుల సంఘం

మదరాసు నగర వ్యాపారస్థుల సంఘమునందు ప్రస్తుత కార్యదర్శియగు జలగం సుబ్రహ్మణ్యం నాయుడుగారు నూతన పదవీకరణకు కార్యదర్శిగ యింకను ఎన్నికొనబడలేదనియు, కార్యదర్శి ఎన్నిక యింకను జరుగనున్నదనియు తెలియుచున్నది. 23 వ తేదీనాటి అధ్యక్షుని ఎన్నికమాత్రం జరిగింది

గాంధీ - వేవెలు సమావేశము

బెంథాలుగారి కేమియు తెలియదు

వార్ధాగంజి, జూలై 26: 'భారతరాజకీయ పరిస్థితులను చర్చించుటకు వేవెలు-గాంధి సమావేశము జరుగు నవకాశము కలదా యను విషయమై మీ కంపెనాకు యేమియు తెలియదు. ప్రతిష్టంభనను త్వరలో పరిష్కారముతో కాదో కూడ నేను చెప్పజాలను' అని ఒకప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు రాజప్రతినిధి కార్యనిర్వాహక సభయందలి యుద్ధరవాణా శాఖసభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు చెప్పిరి. భవిష్యత్ భారత రాజ్యాంగ విధానమును తయారుచేయ ప్రజలు పూనుకొనవలెననియు, నిరాలస్యముగా దానిని ప్రభుత్వమువారి అంగీకారమునకై పంపవలెననియు ఆయనచెప్పెను.

రాజకీయ పరిష్కారమునకై గాంధిగారుగా వించిన 7 సూచనల విషయమై రాజప్రతినిధి కార్యనిర్వాహకసభలో చర్చజరుగు అవకాశము కలదా యని అడుగగా 'ప్రతివారము జరుగు కార్యవర్గసభలలో మేము అనేక విషయములను చర్చించుచుందుము' అని సర్ బెంథాలుగారనిరి. (అ. ప్రె.)

పోలండ్ : రష్యా

సోవియట్ పత్రికల వ్యాఖ్యలు

లండను, జూలై 26: రష్యా, పోలండు సంబంధములలో చరిత్రాత్మకమైన ఘట్టం సంభవించిందని అంటూ, ఈ విషయమై వెల్వడిన సోవియటు ప్రభుత్వ ప్రకటనపై 'ఇజ్వెస్టియా' ఇలా వ్యాఖ్యానించింది: "ఉభయులకు మధ్య గలిగిన సంఘర్షణాల మూలంగా జర్మనీకి లాభం చేకూరింది. తగాదాపడిన ఇరుపక్షములకు అపకారమే కలిగింది. ఇప్పుడిక ఉభయులు మిత్రులై మెలగవచ్చును." ఇజ్వెస్టియా రష్యా ప్రభుత్వ పత్రిక. కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్‌డా' ఇట్లన్నది: "పోలండు అంతరంగికి వ్యవహారములలో బొత్తుగా జోక్యం కలిగించుకోరాదు, పోలండు సంపూర్ణస్వతంత్రతు ఈ రెండు సూత్రములు సోవియటు సేన పోలిషు పరిపాలకవర్గం చేసుకున్న ఒడంబడికకు ఆధారములు."

లండనులోని పోలండు ప్రభుత్వాన్నే బ్రిటను గుర్తిస్తుందట!

లండన్, జూలై 26: లండనులోని పోలండ్ ప్రభుత్వాన్నే బ్రిటిషు ప్రభుత్వం గుర్తిస్తుందని ఈడెన్ నేడు కామన్స్ సభలో ప్రకటించాడు. పోలిష్ దౌత్య విభాగ సంఘం (రష్యాలో) ఏర్పడిన దరిమిలాను కూడా, ఇదేనా బ్రిటిషువైఖరి? అని ఒకసభ్యుడు ప్రశ్నించాడు. దానికి సూచనగా ఈడెన్ ఇట్లనెను. "ఏక శత్రువుతో పోరాడే రెండు మిత్రరాజ్యముల మధ్యగల చిక్కు సమస్యలను విడదీయడానికి బ్రిటిషు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నదని తెలుసుకో గోరుతాను."

సైనికుల కుటుంబాలు

తాడేపల్లిగూడెంలో సభ

తాడేపల్లిగూడెం, జూలై 22: నేడు యిచ్చటి ప్రభాత టాకీసుహాలులో పశ్చిమ గోదావరిజిల్లా మిలిటరీ సోల్జర్ల కుటుంబముల దినోత్సవములు తాడేపల్లిగూడెం తాలూకా తహశీల్దారు శ్రీ పి. తిరుపతిగారి ప్రోత్సాహముతో శ్రీ భీమవరం డిప్యూటీ కలెక్టరుగారి అధిపత్యమున జయప్రదముగా జరుపబడెను.

సాయంత్రము 4 గంటలకు పురజనులతోనూ, స్కౌట్లు బాలురతోనూ, ప్రచారక మోటారు వేగంతోనూ తాలూకా భవనమునుండి యుద్ధసచివాల కీర్తనలతో పూరేగింపుబయలుదేరి పట్టణపు వడిబజారుగుండా ప్రభాత టాకీసు హాలువద్దకు చేరినది తరువాత జిల్లా కలెక్టరుగారి డిప్యూటీ కలెక్టరు గారి అధ్యక్షతనము సభ తెరువబడెను. శ్రీ ఖేరువరము డిప్యూటీ కలెక్టరుగారు అధ్యక్షస్థానము నలంకరించిరి. దైవప్రార్థనానంతరము సభ యొక్కయూ, యీ వుత్సవములు జరుపు అగత్యమును గురించిన్నీ అధ్యక్షులు విశదీకరించిరి. జిల్లా అధ్యక్షులై జరుగుగారన్నూ, యుద్ధపూడి వంకట రత్నము, యింకా కొంతమంది ప్రసంగించి సుబేదార్లన్నూ మాట్లాడిరి. పెంటపాడు ప్రెసిడెంటు స్కూలు విద్యార్థులచే అతి మనోహరముగా జంగం కథలవారి యుద్ధకీర్తనలు గానము చేయబడెను. అనంతరము సోల్జరు కుటుంబముల వారి వస్త్రబహుమతులున్నూ పిల్లలకు మిఠాయిలున్నూ పంచిపెట్టి సభ ముగించిరి.

ఎస్.ఎస్.ఎల్.సి.వారికి మంచి అవకాశములు

ఇండియన్ ఆర్మీలో హవల్దార్ సమాస్తాలఉద్యోగమునకు ఎస్.ఎస్.ఎల్.సి. వారికి ఖాళీలు కలవు. విశేషములలో పనిచేయవలసిన బాధ్యతకలవారికి నెలకు ప్రారంభవేతనము రు 65/- లు. ఇంకితగులో మాత్రమే పనిచేయువారికి (యుద్ధ రంగప్రదేశములు మినహాయించి) నెలకు ప్రారంభవేతనము రు 50/- లు. రేషనులు బట్టలు, నివాసవసతి, వైద్యచికిత్స ఉచితము. వయసు 16½ నుండి 45 ఏండ్లవరకు. దిగువ అడ్రసులో మీకు సమీపమున వున్న అసిస్టెంటు సెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారికి దరఖాస్తుఫారము, పూర్తి వివరములకు వ్రాసికొనవచ్చును.

కుబ్బాన్‌రోడ్, బెంగుళూరు.
పుదుపేటలైన్సు, మదరాసు.
బందర్‌రోడ్, బెజవాడ.

ఫోన్: 31449. Grams : 'Goelfriend'.

తగిన వ్యాపారమా?

సుప్రసిద్ధమయిన పురాతన సంస్థయగు

గోయెల్ బ్రదర్సు అండ్ కో., లిమిటెడ్.

నవ్‌సారి ఛేంబర్స్, ఫోర్టు, బొంబాయి.

వారిని సంప్రదింపుడు.

రెడీ అండ్ ఫార్వర్డు: దూది, వెండి బంగారం, మిరియాలు (Black-Pepper) వగైరాల డీలర్లు.

బొంబాయి వ్యాపారపు డెయిలీరిపోర్టు, వ్యాపారమరతులు తెప్పించుకొనుడు.

28-7-44 రాజా డైమండ్ ఇండస్ట్రీ వారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

Prompt attention to V. P. P. orders.

ప్రస్తుతకాలపు సపీనసగలకు మిక్కిలి పొందికగరిగియున్నవి. మా ట్రేడ్ మార్కు నీలపాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎన్. రామచంద్రన్ పిళ్లై.

బిడ్డ తన స్నేహితుడైన ఉడ్ వర్డ్స్ గ్రైప్ వాటరును తానుగా తెలుసుకొనుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పాములతో పోరాడు" గుర్తుగల కే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్. కొబట్టి తను బిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను. ప్రసిద్ధమైన యీ ఔషధము సరిగా సర్ఫరా యగుచున్నది. మీ డీలరు నడుపుడు.

I-WW110-117 TEL W. WOODWARD LTD. LONDON, ENGLAND.

SUNSHINE

గ్లూకోస్

సన్‌షైన్ గ్లూకోస్

బిడ్డలను బలిష్టముగ చేయును

ఇండియా కొరకు పంపిణీదారులు:
హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్.
బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు

మద్రాస్ గవర్నర్

కర్నూలు జిల్లా సంచారం

నంద్యాల జులై 25: ప్రస్తుత యుద్ధమున అపజయము దప్పదని నాజీ నాయకులు రాజీ సంప్రదింపులు ప్రారంభించవచ్చునని కూడా గాని 1918 నవంబరున రాజీతో మోసము జేసి దిగుగ యుద్ధమునకు సన్నద్ధులైనట్టి జర్మనీ నాయకులు యీ 1944 సం. వత్సరమున మోసము జేయజాలరనియు, జర్మనీ, జపానులందు వేరూనిన సైనిక తత్వమును రూపుమాపివేసి గాని, యిది ఆఖరు యుద్ధమై ప్రపంచ సుస్థిరశాంతి నెలకొల్పజాలదనియు, అట్టిది నిరూపింపబడినదనే గాని మిత్రమండలి రాజీ సంప్రదింపులు నాలోచింపదనియు, నిన్నటి సాయంత్రమున యిచ్చట పుష్పగుచ్ఛం చుతూ మద్రాసు గవర్నరుగారు చెప్పిరి.

మద్రాసు గవర్నరు అగు శ్రీ అర్థరు హోపుగారు, వారి సతీమణితో గూడి గద్దలూరునందలి కార్యక్రమము పుదయమున ముగించుకొని, నిన్నటి మధ్యాహ్నము రెండుగంటలకు స్పెషలురైలులో యీ పురమున కేతెంచిరి. రైల్వే ప్లాటుఫారం పైని స్థానికపుద్యోగులు వారిని కలుసుకొని వారికి స్వాగతం బొసంగిరి.

సాయంత్రమున స్థానిక పురపాలక సంఘాధ్యక్షులను శ్రీయుత యెలిశెట్టి కొండయ్య శెట్టిగారికిని, ఆంధ్ర మహాసభ మాజీ అధ్యక్షులగు శ్రీయుత దేశపాండ్య సుబ్బారావు పంతులుగారికిని గవర్నరుగారు తమ రైల్వేసలూనులో దర్శనం బొసంగిరి. స్థానిక పురపాలక సంఘోన్నత పాఠశాలకు సాంవత్సరికగ్రాంటు నొసంగుటనుగూర్చి మునిసిపల్ ఛైర్మన్‌గారును, రాజకీయ పరిస్థితిగూర్చియు, కొందరు డిటెన్యూలను విడుదలజేయవలసినదిగాయున్ను, శ్రీయుత దేశపాండ్య సుబ్బారావుపంతులుగారును గవర్నరుగారికి నివేదించిరనియు, మద్రాసుకు తిరిగి వెళ్లిన అన తరము వారు దెల్పిన విషయములగూర్చి అనుకూలముగా ఆలోచింతుమని గవర్నరుగారు సమాధాన మొసంగిరనియు దెలియనగుచున్నది

శ్రీ కె. వరదాచార్యులు ఎమ్.ఎల్.ఏ.గారి అస్వస్థత

చిత్తూరు, జూలై 23: గతమాసమున శ్రీ వరదాచార్యులుగారికి సంభవించిన రాచపుండుకు శస్త్రచికిత్స చేయబడినదెందలు కొన్నిదినములవర కెట్టిగుర్గుణములున్ను లేకయుండి పుండుమానసూచనలున్ను యుండి యిప్పుడు సుమారు 20 రోజులకు ముందు మరి 4, 5 కురుపులచ్చటనే లేచి చాలా బాధపెట్టినవి. వాటికిన్ని శస్త్రచికిత్స చేయబడినది.

ఇప్పుడొక వారముగోజులుగా నన్ని కురుపులున్ను సమానముగా మానుచున్నవి అపాయస్థితి దాటినదనే చెప్పవచ్చును వీరింకను ఆస్పత్రిలోనే యున్నారు. పూర్తిగా నెమ్మదించుటకు నెలకాలము పట్టునని తెలియుచున్నది

బియ్యంబస్తా ధర నిర్ణయం

వర్తకులకు బంగోలు సబ్ కలెక్టరుగారి హెచ్చరిక

చీరాల, జూలై 23: బంగోలు సబ్ కలెక్టరు ఆర్. సి. జోషీగారు యిక్కడి 19వ తారీఖునుంచి మకాంచేసి నిన్న బాపట్లకు వెళ్లినారు. సబ్ కలెక్టరుగారు ఈపూరి డివ్యూటీ తహశీల్దారుగారితో బియ్యం అమ్మకంగురించి విచారించిరి. వర్తకులు బియ్యం అధికధరలకు అమ్ముచున్నారని కొందరు సబ్‌కలెక్టరుగారికి ఫిర్యాదు చేసిరి. సబ్‌కలెక్టరుగారు వర్తకులను విచారించగా మిల్లువారు తమకు ఎక్కువకు అమ్ముచున్నారని చెప్పిరట లైసెన్సీదారులు తమకు మిల్లువారు సరుసు సప్లయి చేయుటలేదని చెప్పిరి. సబ్‌కలెక్టరుగారు మిల్లు యజమానులను, చిల్లర వర్తకులను, లైసెన్సుదారులను డివ్యూటీ తహశీల్దారుగారి ఆఫీసుకు పిలిపించి విచారించి మిల్లువారు తమకు ధాన్యం కంట్రోలు రేటుకు దొరకనములేదని చెప్పిరి. లైసెన్సుదారులు పట్టు బియ్యం చందోలు గ్రామ ప్రాంతమునుండి తెప్పించుకొనుటకు పర్మిటు యిస్తిరి కావలసినంత సరుకు తెచ్చి కంట్రోలురేటుకు అమ్మగలరని శ్రీయుత తాడికొండ కోటయ్యశ్రేష్ఠిగారు లైసెన్సుదారుల తరఫున చెప్పకొనిరి. సబ్‌కలెక్టరుగారు అందరు చెప్పునది సావధానముగా విని లైసెన్సుదారులకు సరుకు చందోలు నుంచి తెప్పించుకొనుటకు పర్మిటులు యిస్తిమన్నారు. మిల్లువారికి ప్రతిమిల్లుకొన్ని గ్రామముల నుండి పట్టు సప్లయి చేయుటకు ఏర్పాటు చేస్తామన్నారు. కాని దుకాణములకు బస్తా బియ్యం రు. 26/-లకు మించి అమ్మగూడదనియు, అందరు తమతమ పేరులతో నే కొనుచుకొనవలెననియు, ఎక్కువ రేటు అమ్మినవారిమీద ఫిర్యాదువచ్చిన చో వారి లైసెన్సు రద్దుచేసి వారిమీద ప్రాసిక్యూషను చేయుదుమని సబ్‌కలెక్టరుగారు వర్తకులను హెచ్చరిక గావించిరి. అందరు సబ్‌కలెక్టరుగారు చెప్పినదానికి ఒప్పుకొనిరి.

మదనపల్లి కళాశాలలో చోరీ

పత్తా తేల్చినవారికి రు 500 బహుమానం

మదనపల్లి, జూలై 25: మదనపల్లి కళాశాల ఆఫీసులో జూన్ 30 వ తేది నాటి రాత్రి రు 400 లు చోరీ అయిన విషయములో పత్తా తేల్చినవారికి రు 500 లు కళాశాల ప్రిన్సిపాలు శ్రీ బి. ఆర్. కుమార్‌గారు బహుమానముగ ఇస్తూనని సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు ఊళ్లో ప్రకటన చేసినారు.

ఈ సందర్భంలో అరెస్టుకాబడి పిమ్మట జామీనుపై విడుదల చేయబడిన, కళాశాల హెడ్‌గుమాస్తాపై యీ వరకూ ఛార్జిషీటు దాఖలు చేయబడలేదని తెలిసింది.

(స్వ. వి.)

మదనపల్లి కళాశాల సంఘం

బి. ఆర్. కుమార్‌గారి అధ్యక్షతన ప్రారంభోత్సవం

మదనపల్లి, జూలై 28: నిన్నటి దినం సాయంకాలం మదనపల్లి కళాశాల సంఘములకు ప్రారంభోత్సవం శ్రీ బి. ఆర్. కుమార్‌గారి అధ్యక్షతను జరిగెను. తిరుపతి ప్రాచ్య విద్యాసంస్థ పరిశోధన శాఖకు చేరిన డాక్టరు కె. సి. వరదాచారిగారు ఉపక్రమోపన్యాసము నొసంగిరి.

ప్రొ. కె. టి. కృష్ణస్వామిగారు వరదాచార్యులగారిని సభ్యుల కెఱుకపఱచిరి ప్రొ. పి. యస్. చారిగారు నూతన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల అధ్యాపకుల తర్ఫున స్వాగతమిచ్చిరి. సీనియర్ విద్యార్థుల తర్ఫున చెన్న బసప్ప, టి. గోపాలకృష్ణమూర్తిగార్లు నూతన విద్యార్థుల తర్ఫున ఆహ్వానించిరి. క్రొత్త విద్యార్థుల తర్ఫున యస్. పార్థసారథిగారు ప్రత్యుత్తరమిచ్చిరి క్రీమతి జె. కె. వసంత, రుక్మిణి, శ్రీ శ్రీనివాసులు నాయుడుగార్లు సంగీతం వినిపించిరి. కార్యదర్శి శ్రీ టి. యస్. కృష్ణ (బల్లారి) గారి అభివందనములతో సమావేశము ముగిసెను.

థియసాఫికల్ హైస్కూలు యొక్క వివిధ సంఘములకు ప్రారంభోత్సవం శ్రీ సి. సుబ్బరావుగారి అధ్యక్షతను నిన్నటి దినం జరిగెను. ప్రొ. ఇ. యస్. సుబ్రహ్మణ్యంగారు ఉపక్రమోపన్యాసము నొసంగుచు విద్యార్థుల వక్తృత్వములో ఔన్నత్యము నొందుటకు తగిన సూచనల నిచ్చిరి. శ్రీ ఎ. వెంకట్రామయ్యగారు అభివందనము లర్పించిరి. (స్వ. వి.)

గో సంరక్షణశాల

25 వ వార్షికోత్సవం

నంద్యాల, జూలై 23: ఇచటి శ్రీ మహానందీశ్వర గో సంరక్షణశాల 25 వ వార్షికోత్సవము శ్రీయుత పసుపుల సుబ్బాయుడుగారి అధ్యక్షతను జరుపబడెను.

కార్యదర్శి యస్ శ్రీయుత మేనూల పెద్ద ఎల్లప్పగారు వార్షికనివేదికను చదివిరి. అనంతరము శ్రీయుతులు వై. మహానందయ్య, రాజా పెద్ద సుబ్బాయుడు, హెచ్. సుబ్బరాయశాస్త్రి, అల్వాండ వెంకట్రావుగార్లును, యితరులును గో సంరక్షణనుగూర్చి విపులముగా నుపన్యసించిరి.

శ్రీయుత భైరవడోస్యుల మహానందయ్యగారి వందన సమర్పణతో సమావేశము ముగిసెను.

కదిరిలో కలరా

ధర్మవరం, జులై 26: కదిరి పురమున కలరా ప్రారంభించినట్లును నిన్న దాదాపు 8 మందికి తగిలినట్లును వార్తలు వచ్చినవి. కదిరితాలూకా గ్రామములలో కలరా యింతకుముందే ప్రారంభించియుండినందున నిచటినుండి నొక యారోగ్యశాఖా ద్యోగి యక్కడికి పంపబడియుండెను.

సూర్యగ్రహణము

చీరాల, జూలై 24: గత సూర్యగ్రహణమునకు సింధుస్నానమునకై వాడరేవుకు పరిసర గ్రామములనుండి అనేకవేలమంది స్త్రీ పురుషులు నడిచి, బండ్లు కట్టుకొని వచ్చిరి. వాడరేవులో చాలామంది మకాం చేసిరి. వారల సౌకర్యమునకై మంచినీటి వసతులకు లోకల్‌బోర్డువారు ఏమీ చేయలేదు. కుంటరు వంతెనవద్ద రోడ్డు సరిగా లేకపోవడమువల్ల బండ్లవారందరు చాలా శ్రమపడిరి.

శతవృద్ధు మరణం

రవుతుల బాపనయ్యగారు

రాజమహేంద్రవరము, జూలై 23: శ్రీరాజవైద్య రవుతుల బాపనయ్యగారు 19 తేదీ రాత్రి స్వగృహమున 108 వ ఏట నసిపోయిరి. వీరు సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు. స్వ. వి.

కస్తూరిబా స్మారకనిధి

శ్రీ బులుసు సాంబమూర్తి గారి రాక

హిందూపురం, జూలై 22: పరిస్థితులు అనుకూలంగా లేనందువల్ల పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనను తాత్కాలికంగా ఆపుచేసి ఆంధ్రరాష్ట్ర కస్తూరిబానిధి అధ్యక్షులైన శ్రీ బులుసు సాంబమూర్తిగారు గుంటూరి నుండి మొన్నటిరోజు రాత్రి యిచ్చటికి విచ్చేసిరి. నిన్నటిరోజు వారు సేవామందిరమును చూచిరి. నేడు ఉదయము సోమేశ్వర కంపెనీ ఆవరణములో పురప్రముఖులతో కూడిన ఒక సమావేశము ఏర్పాటు చేయబడెను. పురప్రముఖులను శ్రీ సుబ్బరావు గారు (కల్లూరు) ఎ. ఎం. లింగన్నగార్లు శ్రీ సాంబమూర్తిగారి కెరుకపరచిన తర్వాత శ్రీ సాంబమూర్తిగారు కస్తూరిబా స్మారక నిధిని గూర్చి తెలుపుచు, ఏ జిల్లాలో వసూలైన మొత్తము ఆ జిల్లాలోనే స్త్రీ వంతు స్త్రీ విద్యకును, స్త్రీల ఆరోగ్యమునకును వెచ్చించబడుననియు, సక్రమమగు జాతీయ విద్య మన దేశంలో ముఖ్యముగా స్త్రీలలో లేనందువల్ల అజ్ఞానము ఎక్కువై అన్ని విధాలా మనజాతి దౌర్బల్యధి హిందుతున్న యిట్టి సమయములో మహాత్మాగాంధీగారు తెల్పిన విధానాన్ని అనుసరించి సక్రమమగు పద్ధతిలో జాతీయవిద్యను స్త్రీలలో ప్రవేశపెట్టుటకు ఇది ఆదర్శమహాదావకాశమనియు, ఇట్టి ఉద్యమానికి యిట్టి మహాదావకాశాన్ని జారవిడువక ధనికులు ఉదారవంతులై మంచి విరాళము లొసగి తోడ్పడవలెనని విన్నవించిరి.

మావిలేఖకి శ్రీ సాంబమూర్తిగారితో వేసిన ప్రశ్నలకు సమాధానంగా వారు తెల్పుచు కస్తూరిబా స్మారకనిధికి ఆంధ్రులు సుమారు పదిలక్షల రూపాయలైనా సమర్పించుకొనవలె ననియు, ఇది వరకు సుమారు రెండులక్షల రూపాయలే వాగ్దానములు చేయబడినవనియు, ఇదివరకు ఆంధ్రదేశంలో జమీందారులే మంచి విరాళాలు యిచ్చియున్నారనియు, వర్తకులలోగాని, మంచి వ్యాపారస్థులుకాని యిదివరకు ఈయుద్యమానికి దిగలేదనియు తెల్పిరి.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు ప్రారంభించిన నూతన ఉద్యమము విషయమై మావిలేఖకి ప్రశ్నించగా శ్రీ ఆచారిగారి పంథాలో నూతనంగా యేమియు లేదనియు, ఇందువల్ల ముస్లిములు కలసివస్తారా? అని అడిగితే అందుకు తాము ఏమీన్నీ చెప్పజాలమనియు, శ్రీ సాంబమూర్తిగారు తెల్పిరి.

శ్రీ సాంబమూర్తిగారి పర్యటన కార్యక్రమము

శ్రీ బులుసు సాంబమూర్తిగారు నేడు మధ్యాహ్నము అరంతపురము వెళ్లిరి. ఈ క్రింది తేదీలలో వారు ఆ యా స్థలములకు వెళ్ళెదరు. 22-7-44 అనంతపురం, 23 తాడిపత్రి, 24 ప్రొద్దుటూరు, 25 బళ్ళారి (ఆంధ్రజిల్లా) 26 ఆదవాని, 27 కర్నూలు 28 నంద్యాల, 29 కర్నూలుజిల్లా 30 మరియు 31 చిత్తూరుజిల్లా ఆగస్టు 1 నుండి 5 వరకు నెల్లూరు జిల్లా, 6 నుండి 9 వరకు క్రిష్ణా, 10 నుండి 16 వరకు తూర్పు గోదావరి జిల్లా, 17 నుండి 23 వరకు విశాఖపట్టణం జిల్లా, 25 నుండి 31 వరకు పశ్చిమ గోదావరి జిల్లా.

కాల్వ భూఖాయందు హత్యా సందర్భంలో 20 మంది అరెస్టు

కర్నూలు, జూలై 22: గత నెల 27 వ తేది కాల్వగ్రామములో హత్యచేయబడిన సుబ్బనాబారి ఖూనసందర్భములో పోలీసువారు యింతవరకు 20 మందిని అరెస్టుచేసియున్నారు. ఇందులో మాజీ కర్నూలు జిల్లాబోర్డు కాంగ్రెసు సభ్యుడు, దేశరక్షణ నిబంధనక్రింద గత సంవత్సరం జైలుకు వెళ్లివచ్చిన శ్రీ జయరాంరెడ్డికూడ గలడు.

రాజకీయఖైదీల విడుదల

1942 ఆగస్టు ఆల్లరుల సందర్భమున అరెస్టుకాబడిన కర్నూలు పట్టణ కాంగ్రెసు కమిటి కార్యదర్శియగు జి. హుబ్బారావుగారు, శ్రీ చిత్తారు రామయ్యగారు మొన్న 17 వ తేది బళ్ళారి అలిపురం జైలు నుండి రెండు సంవత్సరముల కఠిన శిక్ష అనుభవించిన తరువాత విడుదల చేయబడిరి.

నాటకప్రదర్శకులు

లెక్క సరిగా పంపనందుకు జరిమానాలు

చీరాలలో యిద్దరు నాటకప్రదర్శకులు యిటీవల నాటకములు ప్రదర్శించిరి. ప్రదర్శకులు సరియైన లెక్కలు నిర్ణీతకాలములో నిర్ణీతదస్తులలో పంపనందున ఈ వూరి అసిస్టెంటు కమ్యుషియల్ టాక్సు ఆఫీసరు శ్రీయుత పోడ్యాల వెంకట ఆంజనేయులుగారు వినోదప్రదర్శన చట్టము క్రింద ఒకరికి రు 50/-లును మరియొకరికి రు 250/-లు జరిమానా విధించిరి.

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బదయజాలని గొప్ప అత్తి, ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిసలైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్

కలకత్తా కెమికల్

మనము ఎప్పుడూ మన యింట్లో ఐటియాల్ ఉంచుకోవాలి

ఐటియాల్ గాయాలు ఏమ సంబంధం కాకుండా ఉండడానికీ, లేగిన గాయాలకూ, దోమకు పోయిన గాయాలకూ, సలుగుడు దెబ్బలకూ, కాలిన పుండ్లకూ చాలా మంచిది. నోరు కడుక్కోడానికీ పుక్కిలింత పట్టడానికీ అనుకూలంగా వుంటుంది.

వాస్తవంలో "ఐటియాల్" ప్రతియింట్లో తప్పక ఉండవలసిన మందు.

ఐటియాల్ ఉత్తమ క్రిమి నివారణి

వెల్లింగ్ ఏజెంట్లు: బెస్ట్ అండ్ కంపెనీ లిమిటెడ్ IMK3

అభ్యుదయమునకు మార్గదర్శకులు

రోజు నిర్మాణము దేశ సౌభాగ్యమునకు సహాయకారులు.
ఈ గొప్ప మార్గముల మూలముననే వ్యాపారము, వాణిజ్యము విస్తరించును.

వారకదేశమున అనేక మైదానములు రాజమార్గముల యందు యీ రోజు పనివారు గుంపులు గుంపులుగా సాగిపోవుచుందురు. ఆనందముతో, పని తీరికలేనివారి చేతులందు, గడ్డపారలు, గునపములు, రూపు, దక్షిణము, పనుపర, చిత్తరము, నాలుగు ముఖములుగా నేలమీద నాట్యమాడుచుండును.

మద్రాసు ప్రెసిడెన్సీ రిజిస్ట్రీయాబడ్డ:
మెసర్సు వి. కనకయ్య
సెట్టి అండ్ కంపెనీ,
105, బ్రాడ్‌వే మద్రాసు కోటి, మద్రాస.
మెసర్సు పి. సరఫాజీ & కంపెనీ,
10, కెంబుదాస్ లేన్, మదరాసు.

AGRICO TOOLS

అగ్రికో పనిముట్లు.

కాతాదారుడ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్. (అగ్రికో డిపార్టుమెంటు,) నోట్యారివారిచే ప్రకటింపబడినది.

రాజమండ్రిలో ఘోర మరణము

నాగార్య గ్రామానికు చెందిన చాలమంది గోదావరిలో స్నానమునకు వెళ్లిరి. ఈ మధ్య గోదావరికి నీరు బాగా అగిలినది. విడుపువేళ శ్రీ నాళం వెంకటరమణ అను యువకుడు (32 సం॥) గోదావరిలో స్నానము చేయుచుండగా లోపలికి కొట్టుకొని పోయెను. ఇతనికు అతని జాడ తెలియలేదు. శవముకూడ దొరకలేదు.

స్వ. వి.

5-వ వారము

గరుడ గర్వ భంగము

వెల్లింగ్టన్

మౌంట్‌రోడ్.

రోజూ సా॥ 6-30; రా॥ 9-30 గంటలకు

శుక్ర, శని, ఆదివారాలు మ్యాటినీ మ॥ 3-30 గంటలకు.

Speed up HEAVY DUTY Engines WITH K BRAND

ఒరుపులకు నిలచు లోహము

K 1. మోటారుకారు బేరింగ్స్ లాంటి ఎక్కువ స్పీడు ఇంజనులకు శ్రేష్ఠము.

KK 2. గొప్ప స్పీడుతో పోయే ఇంజనులకు గట్టిదైన లోహ మిశ్రమము.

KK 3. ఈ తరగతిలో చెప్పుకోతగ్గ, గొప్ప పనితనం గల మంచి లోహ మిశ్రమము. మధ్య తరగతి బేరింగ్ ఇంజనులకు మంచిది.

K 4. చాలచౌక. మంచి పనితనముగలది. ఘట్టిరాగి మిశ్రమము. బియ్యము, పిండిమరలకు మంచిది.

K x అందరికీ తెలిసినదే. చౌక. తడిఖీ పొందిన పనితనంగలది. నెమ్మదిస్పీడు బేరింగులకు మంచిది. స్పెషల్ కండిషనుకు, బరువుకు, శీతోష్ణస్థితికి తగినవిధాన కలపు.

K BRAND

'కే' బ్రాండ్ మిశ్రమములు

మిగతా కె బ్రాండ్ మిశ్రమములు, రాగి, ఇత్తడి, సీసము, టైపు లోహము, ఒరుసుకు పోనటువంటి లోహము దీనిక్రిందకే వచ్చును.

పై ప్రచురింపబడిన లోహ మిశ్రములు కోరిన పంపబడును.

కమని మెటల్ రిఫైనరీ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.,
జయపూర్.
(జయపూరు స్టేటులో స్థాపింపబడినది)
బి. బి. సి. ఐ. రైల్వే. నం.1

Discriptive folders on any of the above alloys will be supplied on request to Bombay Office: Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay Tel. No. 30586

'ఇవాళగాకపోతే రేపైనా దారికి రాకతప్పదు'

బ్రిటను, లీగుల జాప్యం: సి. ఆర్. విశ్వాసం

'మావాటేదో చెప్పాం: వారిమాటేమో చెప్పమనండి'

చెన్నపురి, జూలై 27: "క్రిప్స్ ప్రతిపాదన లెందుకు భగ్నమయ్యాయో, ఆ మాట ఎత్తకపోవటం పరిష్కారానికి దారికాదు. వైస్రాయి రిజర్వు అధికారాల తగ్గించటం గూడా గగనంకాదు తలచుకుంటే పరిష్కారం రాకపోదు. మన పరిష్కారం ఈ ఏడు గాకపోయినా, పైయేడుగాని, ఆ పైయేడుగా, బ్రిటిషు వారికిగాని, ముస్లింలకుగాని రుచించకతప్పదు." అని శ్రీ సి. రాజగోపాలాచారి గారు నిన్నసాయంత్రం క్రిస్టియన్ కాలేజీలో మాట్లాడుతూ చెప్పారు.

(శ్రీ) రాజగోపాలాచారి ప్రసంగం

శ్రీ సి. రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు: నా స్కీమును అర్థం చేసుకోవటానికి ముందు మీరు ఫెడరేషనుకు కాన్ఫెడరేషనుకు వుండేవ్యత్యాసాన్ని గమనించాలి. వివిధరాజ్యాలు ఒక్క ప్రభుత్వంగా పనిచెయ్యటానికి కూడే కూటమిని ఫెడరేషను అంటారు అని సర్వస్వతంత్రంగాకుండా ఒక సర్వస్వతంత్ర ప్రభుత్వ స్థాపనకు కారణమాత్రయి. అలా గాకుండా అవి, ప్రతి ఒక్క రాజ్యమూ, తమవ్యవహారాల్లో సర్వస్వతంత్రంగా వుంటూ అందరికీ కలసివచ్చే రక్షణ ఇత్యాది వ్యవహారాలకు మాత్రము ఒకే ప్రభుత్వంగా పనిచేసేదాన్ని కాన్ఫెడరేషను అంటాం.

నేను భారతదేశంలో ముస్లింలకూ, మన హక్కులకూ కాన్ఫెడరేషను పద్ధతిన పరిపాలన వుండటం వుత్తమం అని రెండేళ్ళుగా చెబుతున్నాను. (ఆ స్వతంత్రం ఎప్పుడన్నా తగ్గించుకుంటామంటే వారి ఇష్టప్రకారమే చెయ్యవచ్చు. బలవంతంగా అక్కర్లేదు.) ముస్లింలు అధికసంఖ్యాకులుగా నుండి, పరుసగానున్న ప్రాంతాలు సర్వస్వతంత్ర రాజ్యాలుగా పరిగణింపబడి రక్షణ మున్నను వ్యవహారాలకు ఏకంగా పనిచెయ్యవచ్చునని నా ప్రతిపాదన. దాని కిప్పుడు మహాత్ముని ఆశీర్వాదం గూడా చేకూరి మరింత బలపడింది. స్వేచ్ఛగాను, స్వతంత్రంగానూ వుండాలనుకోవటం ప్రతిజాతికి ఇప్పుడు సైజుగుణమైపోయింది ఒకప్పుడు రాజులు ప్రజల నేలారు. ఇప్పుడు ఓటర్లయిన ప్రజలే రాజులయ్యారు. అక్బరు పరిపాలించాడంటే, ఒక్క అక్బరే పాలించాడు గాని యావత్తు ముస్లింలూ ప్రజలుగానే వుండిపోయారు. శివాజీ పరిపాలించాడంటే, ఒక్క శివాజీయే పాలించాడు గాని, యావత్తు హిందువులు పాలించలేరు. రంజిత్‌సింగ్ పాలించాడంటే ఒక్కవ్యక్తే శాసించాడు. గాని సిక్కులందరూ పాలకులు కాలేదు. అందువల్ల అక్బరువాటి ప్రాభవం రావాలని ఒకరంటే శివాజీవాటి వైభవం రావాలని ఇంకొకరనటం ఉద్రేకాన్ని రేకెత్తించటమేగాని సాధ్యమయ్యేది కాదు ప్రజాస్వామ్యం కావాలనేభావం ప్రజల్లో నానాటికి హెచ్చుతోంది. అందువల్ల ప్రభుత్వ ఏర్పాట్లలో శ్రద్ధగూడా ఎక్కువౌతోంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తుంది బాగానేవుంది. అయితే మనం ఇల్లా మైనారిటీగా వుండవలసిందేనా అని ముస్లింలు అనుకుంటున్నారు. మా జనసంఖ్య అధికంగా వున్న ప్రాంతాల్లోనైనా మా వ్యవహారాలు మేం దిద్దుకుంటాం మమ్మల్ని విడగొట్టండి అంటున్నారు. అది చాలా యుక్తమైన వాంఛ. అసలు వాళ్లు అల్లా విడిపోవటం మంచిదా, కాదా, అన్న విషయం వేరు. వాళ్ల మంచి చెడ్డల నిర్ణయించుకునే వాళ్లు వాళ్లే. కలసి వుండటమో విడిపోవటమో నిర్ణయించుకోవలసింది వాళ్లు. ముస్లింలీగు ముస్లింలప్రాతినిధ్యసంస్థ, మంచి శక్తివంతమైన సంస్థదాని నాయకులు మంచి ఫలితంబడిగల వారు. వాళ్లు చెప్పే మాటలను అంత సులభంగా తీసివెయ్యలం న్యాయం కాదు.

ప్రత్యేకనియోజకవర్గాలు వచ్చిన నప్పటి నుంచి వాళ్లలో ప్రత్యేకభావం పెంపొందింది

దూరదృష్టి

పాటిజాతులైన, టర్కీ, ఇరాన్, ఇరాక్, ఈజిప్టు మున్నగు రాజ్యాలు స్వతంత్రంగా వుంటున్నయి. వాళ్లను చూసిగూడా వీళ్ళకు అల్లావుండాలని బుద్ధి పుట్టవచ్చు. మన హక్కులను ఇప్పుడు చర్చిలు, ఎమెరీలు నిరాకరిస్తున్నాగు మనకెంత బాధగావుంది? వాళ్ల సమాధానాలుచూస్తే మనకు ఎంత కంపరం పుడుతోంది. జపాను ఇప్పుడు హిందూరాజ్యమే అయిందనుకోండి అప్పుడు హిందువులంతా మాట్లాడకుండా అంగుళీకి వెళ్లిపోరూ? అదేవిధంగా ముస్లిములు మీకు పూహ అనేది వుంటే వాళ్ల భావాలెల్లా వుంటాయో చక్కగా చిత్రించుకోవచ్చు దేశభక్తి అనేది బజారులో కిమ్మకు కట్టే సరుకులాంటిది కాదు. పాఠంచెప్పటానికి లీగేమీ బడిపిల్ల కాయకాదు. తప్పుచెయ్యటానికైనా వ్యక్తులకు స్వతంత్రం వుండాలి. తమిళనాడు స్వతంత్రరాష్ట్రం కావాలి అంటే కావలిసిందే. అదేవిధంగా ముస్లింలమాట. వాళ్లు కోరేది మనం కాదనుటన్నకొద్దీ వాళ్లపు కాకిచెమ్మ తెక్కువౌతోంది. అందువల్ల దూరదృష్టికలిగి వాళ్లు అడిగింది ఇవ్వండిరా బాబూ అంటూనే చెబుతున్నాను.

ప్రజానిర్ణయం

ప్రజానిర్ణయంతో పనేమిటి-పాకిస్తాన్ అల్లా ఇచ్చేయ్యరాదా అని అనేవాళ్లున్నారు. 'భరతుడు రాజ్యంచేస్తాడు. నువ్వు అడవికిపో' అని రామున్ని దశరథుడు ఆజ్ఞాపించాడు. మారుమాట చెప్పకుండా రాముడు ఆ ఆజ్ఞను పాలించాడు ఆరోజులు పోయాయి. పుదుచ్చేరిప్రజలను చెన్నరాష్ట్రంలో చేర్చాలంటే అక్కడివాళ్ల అభిప్రాయం కనుక్కోంటే అది సాధ్యం కాదు. ప్రజలు కాదన్నా, ఔనన్నా, వాళ్లమాటతో పని లేకుండా విడగొట్టి పారెయ్యటం మంచిది కాదు. కొందరు ఇష్టపడేవాళ్లుంటారు, కొందరు ఇష్టపడని వాళ్లుంటారు. ప్రజానిర్ణయం తీసుకొని, కష్టనిష్ఠురాలు ముందే తెలుసుకోవటం మంచిది. ఏ విధంగా యోచించినా విడిపోవటానికి, విడిపోకపోవటానికి ఓట్లు తీసుకోవటం అవసరం.

ఇక అనిర్ణయం యెవరు చేయ్యాలి యెక్కడ జరగాలి అన్న శంక వుంది. ఇండియా విభజించాలా వద్దా అని భారతీయులందరి ఓట్లు తీసుకోవలంటే అది సబబా? ఒక వేళ బాగానే వుంటే అంతవరకే తెగ్గొట్టాలిగాని చెయ్యంతా తెగ్గొడతామా? అత్యధిక సంఖ్యాకులైన జాతీయులను కాదని రాజ్యాంగాన్ని నిర్ణయించుకోవటం దక్షిణాఫ్రికా యూనియనుకు చెల్లిపోయింది కాని మన కది గిట్టదు. మన ముతకంటే హెచ్చు నాగరికులం మైనారిటీలు, మెజారిటీ, అంతేగూడా పౌరసత్వ హక్కులు చలాయించాలి మన్నివది లేకారని ఎవరూ అనకోగూడదు ఏమండలంలో అయితే ఎక్కువ ముస్లింలు వున్నారో, ఆ ప్రాంతాన్ని గుర్తుపెట్టి, అక్కడ ఓట్లు తీసుకోవలసి వుంటుంది ఇతర ప్రజలను పాలించటం మాకు తెలియదా వాళ్లను ఎన్నటికీ బాధించం అంటున్నారు. వాళ్లు ఏ పక్కను పురస్కరించుకొని మా పరిపాలనను మేం చేసుకుంటామంటున్నారో, ఆ పక్కను పురస్కరించుకొనే అవలంబించే పద్ధతి గూడా వుండాలి. వుదాహరణకు పంజాబు తీసుకుందాం. ఆ రాష్ట్రంలో ముస్లింలు 100 కి 56 మంది. అయితే హిందువులు సిఖ్కులు అధికంగావు డేరిల్లాలు వున్నయి. రాష్ట్రంలో ముస్లింలు హెచ్చుగావున్నారు గాబట్టి ఆ జిల్లాలుగూడా మేమే పుచ్చుకుంటాం అంటే, హిందూదేశంలో హిందువు లెక్కువ, మీరు నోరెత్తకండి, ప్రజా నిర్ణయం అడగటానికి మీకు హక్కు యెక్కడిదని మనం అనొచ్చు. అసలు మొదటికే మోసంవస్తుంది

పుడుకొట్టిన ఆకులాగ ఈచిన్న చిన్న లంకలు యెవడికొచ్చాలి, అని ఒక బ్రిటిషుపత్రిక వ్రాసింది. అసలు ద్వేషం వంట్లో జీతించినప్పుడు జిన్నా దీన్ని ఒప్పుకోకుండా చెయ్యాలనుకున్నప్పుడు మన సీక్రెటు వాళ్లకు బోధపడనిమాట నిజమే మనం యెల్లకాలం పరిష్కారానికి రాకుండా వుండటం వాళ్ల కటాక్షం కోసం పడిగాపులు పడియుండటం అది వారికి కావలసింది. ముస్లిములు అధికంగా వున్న జిల్లాలు వరసగా వున్నాయి. అందుకే వాళ్లు విడిపోతామంటున్నారు. మాధ్యమవల్లా, దుగ్ధబుద్ధివల్లా వ్రాసేవ్రాతలు గాని సద్భావంతో వ్రాసేవికావు.

ఇక మైనారిటీ వ్యాఖ్య చాలా శంకాపూరితంగానూ, తప్పించుకు తిరుగేదిగాను వుంది. 'ఇది మాకు చాలదు' అని జిన్నా అనాలనే వ్రాసినట్లుంది. జిన్నాను రెచ్చగొట్టడమే దాని సంకల్పంలావుంది. ముస్లిములకు ఏది శ్రేయస్సో ఏది శ్రేయంకాదో వాళ్లు నిర్ణయించుకోలేరూ? ఈ పత్రికహితవు ఇవ్వటానికి అప్పుడే ఏర్పాటుచుకుపోయింది. ముస్లింల హక్కుల సక్రమంగా రక్షించి వాళ్ళ భయాలను బాపటానికి వీలెవర్నిగాని ఒక్కస్కీము తయారు చెయ్యమనండి. అది బ్రిటిషు లాభానికై వుండకూడదు. మేం అదేమో దిస్తాం. గాంధీగారి తర్వాత వాళ్లే మాట ఇస్తున్నా. మా స్కీమును జిన్నా, లీగూ, ముస్లింలూ పరిశీలించవలసిందికాని, ఈ నిమర్మకులకోసం కాదు మేం తయారు చేసింది

వైస్రాయి అధికారాలు

ఇక వైస్రాయి అధికారాలు చిలవలు లేకుండా వుండాలట. ఇది సవ్యంగా చెప్పేమాట కాదు. యుద్ధకాలంలో రాజ్యాంగంలో మార్పులు, శాసనాలు చలనుపడవట, తలచుకుంటే, ఎవడికీ తెలియకుండా గుటకాయస్వాహాలు ఎన్ని అర్డినెన్సులు, శాసనాలు రాలేదు? 1937 లో గవర్నర్ల ప్రత్యేకాధికారాలు సామాన్యంగా విని యోగించకుండా ఒక ఒడంబడికకు రాలేదా? అదే విధంగా ఇప్పుడు వైస్రాయి మాట ఇవ్వటానికి ఆక్షేపణ ఏమి? యుద్ధ సారథ్యమంతా ఆగ్నేయ ఆసియా కమాండు సేనాని కివ్వనే ఇచ్చారాయె. ఇది మరింత సులభం. దానిలో మేం జోక్యం పెట్టుకుంటామనే భయానికి తావేలేదు. జపాను ప్రమాదభయం గూడా ఇప్పుడు అంత లేదాయె.

మన్‌స్టరుకు సమాధానం

గాంధీగారు ఆ వైస్రాయి అధికారాల మాటే పట్టుకొని కూర్చున్నాడనీ, అందుకే క్రిప్సు ప్రతిపాదనలు భగ్నమయ్యాయనీ మన్‌స్టరు నిన్న ప్రభువులసభలో చెప్పాడు. నైతికంగా వైస్రాయి సహకారం కొరవఅవటంవల్ల క్రిప్సు సంభాషణలు చెడిపోయాయి. శాస్త్రసమ్మతంగా చెప్పాలంటే రిజర్వు అధికారాలకోసం ఇప్పుడు మా మాటేదో చెప్పాం. పరిష్కారానికి రాదలచుకుంటే దీనిమీద మన్‌స్టరుగారేం చెబుతారో చెప్పమనండి. ఆ విషయం పైనే రాజీ చెడిపోతే మళ్లీ అక్కడకు పోతేగాని రాజీ మాట ఎల్లా? బండి ఎక్కడైతే విరిగిందో, కాడిపట్టుకు అక్కడనుంచి లాక్కురావాలిగాని, అదరికేనా పోరాదనటం ఏం సబబు? ఏ తావతా తలచుకుంటే వైస్రాయి రిజర్వు అధికారాల గూర్చి ఒక పరిష్కారం గగనంకాదు.

ప్రజాప్రతినిధులు రావాలి

ఒక్క సైనిక వ్యవహారాలే ప్రధానం కాదు. ప్రజల స్థితి 1942 కంటే హీనమైపోయింది. సైనిక వ్యవహారాల్లో కంటె, పౌరవ్యవహారాల్లో ప్రజాభిప్రాయ మంటే లక్ష్యం గౌరవం అవసరం. సైకంగా ఇప్పుడు విమర్శస్థితి తప్పిపోవచ్చుగాక, గతజల సేతుబంధనంతో పని లేదు. ప్రజల జీవితం, ఆహారపదార్థాలు, రవాణా సౌకర్యాలు, ధరల నిర్ణయం బోలెడంత సరిచెయ్యవలసి వుంది ప్రజాప్రతినిధులే తప్ప, ప్రజా ప్రతినిధు లనబడే నామమాత్రపు బొమ్మలవల్ల ఇది సాధ్యపడదు ఏ విధంగా మాసినా ఈ సందర్భంలో గాంధీగారు చాలా సరసమైన మరతులిచ్చారు. వాటిని అంతతేలిగ్గా తోసివెయ్యటం తగదు. కామన్సుసభవారయినా కొంచెం శ్రద్ధగా యోచిస్తారనుకొందాం. వాళ్లను గూర్చి గూడా కొండంత ఆశ కూడదు. వాళ్ళు అల్లాంటివాళ్ళేనని వూరుకుందాం. అల్లా అని నిస్పృహ చెందరాదు. ముస్లింలకు ఇందు వంద తప్పులు కనిపించవచ్చు. అడిగి ఇచ్చినప్పుడు కాదంటే నలుగురూ వాళ్లనే కాదంటారు. ఇవాళ 20 మంది తోసేసినా అసలు న్యాయనిర్ణయం చేసే ప్రజ వుంది. ఇవాళ కాకపోతే రేపైనా వాళ్లకు రుచించవచ్చు. బ్రిటిషువాళ్ల మాటకూడా అంతే. 1944 లో రుచించనిది 45 లోనో, 46 లోనో రుచించవచ్చు. నా ప్రతిపాదనే దీనికి నిదర్శనం. "రేపు ఎమోషనల్‌గా మాట్లాడవచ్చు. వాళ్ల స్వభావం అల్లాంటిది" అని అనుకుందాం. మనం మనకర్తవ్యాన్ని చేద్దాం.

డాక్టరు కజిన్సుగారి 72 వ జన్మదినోత్సవం

మదనపల్లి, జూలై 23: నిన్నటిదినం కళాశాలలో జరిగిన విద్యార్థినీ విద్యార్థుల సమావేశంలో డాక్టరు కజిన్సుగారి 72 వ జన్మదినోత్సవం జరిగెను. శ్రీ బి. ఆర్. కుమార్ (ప్రిన్సిపాలు)గారు అధ్యక్షతవహించిరి. ప్రొ. ఇ. యస్. సుబ్రహ్మణ్యంగారు కజిన్సుగారు భారతీయుకళకును, విద్యావ్యాపకానికిని చేసిన సేవనగూర్చి ప్రశంసించుచు ఉపన్యసించిరి శ్రీమతి కజిన్స సతిగారికి అచిరకాలములో ఆరోగ్యము కలుగవలెనని ప్రార్థనచేయబడెను.

(స్వ. వి.)

అన్నదానము

సూర్యగ్రహణ సందర్భంగా క్రికావళంలో యువకులు పన్నెండు వేలమంది పేదలకు, చాలా బీదవారికి క్రికావళం బంగారు వర్తకులు పేర పాంబయూరి, భూకావంశు నారాయణశెట్టి జ్ఞయ్యశెట్టిగారు అన్నదానము చేసిరి. సుమారు 1000 మంది ఆరగించిరి. ఆంధ్ర విద్యార్థి సేవాసంఘ మువారు యాజమాన్యము వహించిరి.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 27

వేరుసెనగ: (631 పౌండ్ల బస్తాకి ఎక్సుబాక్సు గిడంగుంది) క్రొత్తరకం పెద్దసైజు అపీమవెం 74-2-0 74 7-0 వేరుసెనగపప్పు వె (ఇంగ్లీషు కాండి 500 పౌండు గంధి) 1 కి చెక్కుచేరకం స్టాకులేదు ఎడ్సుపెల్లర్ పేల్స్ టాప్సు తోవపా 169-0-0 పెంకాయ మూవె 38 పౌండుగడబ్బా 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (ఏలేశ్వరకరం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (బిల్ గిలెనది) ఎడ్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌండుగంధి 11 వ రకం 200-0-0

చక్కెర: కాస్పురు 47 5 6 47 6 9

బంగారు, వెండి: పవరము 1 కి (పిల్లరదా) 51-12-0 పెజాబంగారు తులం 75-12-0 వీసువెండి తులము 100 కి (రెడ) 139 0-0 తులంవెండి 1 కి 1-7-0.

పేల్సుటాక్సు. ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూలై 26:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21 25/21.26: డిసెంబరు 21.04/21.04 జనవరి 20.92 / 20.93 మార్చి 20 85 / 20 85 మే 20.65/20 67 జూలై 20 45/20 45 మిడ్లింగ్ హార్డు 22-02

అక్టోబరు (గరిష్టధర)	21.40
(కనిష్టధర)	21.25

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం	21.39
నిన్న ..	21.37
నేటి ముగింపు వెం	21 35
నిన్న ..	21 38

నేటి ప్రత్తిధర

బొంబాయి, జూలై 27

సెప్టెంబరు	413-0-0

అతడు పరిపాలకుడైతే నాకేమి? అతడు పాపి. నేను పాపమునకు ప్రతిఫలము నందుదును. అని యీ న్యాయవేత్త ప్రకటించెను.

ప్రభాత్ ఫిలించారి

రాంశాస్త్రి

జాగీర్దార్, లలితాపవార్, మీనాక్షి, అనంత మరాఠే నటించిన ఫీలిం.

డిస్ట్రిబ్యూషన్: ఫ్రేమస్ పిక్చర్సు.

రాబోవు మార్పు:—మద్రాసు ప్రభాత్.

మీగాయమును డిస్ఫెక్టోపిల్‌తో కడిగి బాధను పోగొట్టుకొనుడు

ఓపిల్ కంపెనీవారిచే తయారుచేయబడిన ఆదర్శకమైన క్రిమినాశని.



THE ORIENTAL PHARMACEUTICAL INDUSTRIES LIMITED.

ది ఓరియంటల్ ఫార్మస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
ఫ్యాక్టరీ: బహిం, సిటీఆఫీసు: 45/47 ఆపోలోస్ట్రీట్. ఫోర్టు, బొంబాయి.
మేనేజింగు ఏజంట్లు: పటేలర్ వాంచిలాల్ అండ్ కో., లిమిటెడ్.

రెమిస్టు అందరివద్ద గాని, విగువనుంచి గాని దొరుకును.
మద్రాసు యేజంట్లు: విజయ కాస్మొటిక్స్, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
మైసూరు, కూర్గు యేజంట్లు: బెంగుళూరు మెడికల్ హాల్, అవెన్యూరోడ్, బెంగుళూరుసిటీ.

ప్రకటన

ఇండియా ప్రభుత్వపు

బహుమతీ పత్రాలు

ఫలితములు

1949 అయిదు సంవత్సరాల నడ్డీలేని బహుమతీపత్రాల సందర్భంలో, బహుమతుల పంపకం నిమిత్తం మొదటి అరునెలల అనంతరం బొంబాయిలో సర్ కావాస్‌జీ జహాంగీర్ హాల్‌లో 1944 జులై 15-వ తేదిని చీట్లు తీయబడినవి, ఈసందర్భంలో బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, గౌరవనీయులగు సర్ హరిలాల్ జె. కానియాగారి అధ్యక్షతను ఏర్పడిన ఒక సంఘంవారి పరిశీలనక్రింద చీట్లు తీయడం జరిగింది. ప్రజలకు తెలియగలందులకై ఫలితాలు ఈ క్రింద ప్రకటింపబడినవి.

రు 100 ల పత్రములు

బహుమతులు.	బహుమతులుపొందిన పత్రములసంఖ్యలు. Series A	Series B	Series C
Rs. 50.000	041369	099268	068969
Rs. 20.000	032081	077253	016150
Rs. 20.000	096172	040161	045548
Rs. 5.000	021223	006515	021495
Rs. 5.000	000354	043084	072144

రు 10 ల పత్రములు

బహుమతులు.	బహుమతులుపొందిన పత్రములసంఖ్యలు. Series AA	Series AB	Series AC	Series AD	Series AE	Series AF	Series AG	Series AH	Series AJ
Rs. 2.500	020902	075234	074273	019925	025651	000676	063764	063418	069735
Rs. 1.250	097691	031250	028780	026623	024489	018182	095746	073222	025249
Rs. 1.250	014503	005470	095287	010976	021043	025039	086301	013817	081758
Rs. 500	065597	021553	047234	029241	086777	014776	095914	089018	025718
Rs. 500	064659	021382	092552	086180	038617	046293	050152	031681	010322
Rs. 500	061983	040197	066988	075141	014250	088230	030506	071110	076442
Rs. 500	022635	026875	017796	012337	004416	096735	042922	095210	099529
Rs. 500	035209	078370	064845	087068	050128	085782	022460	095657	098073
Rs. 250	079059	023537	021773	009095	044178	036799	030107	026735	075514
Rs. 250	070098	059993	062911	069319	047082	042237	090409	034665	063366
Rs. 250	082792	056360	073039	091348	091092	095872	085555	078676	066290
Rs. 250	050866	024766	027529	030951	072680	038607	066442	061042	084982
Rs. 250	081422	061464	085968	053470	077318	010339	074511	085329	095507
Rs. 250	070077	006824	088363	038842	060806	051849	043978	064475	033406
Rs. 250	084022	085384	043142	031003	046058	093196	043570	064814	042704
Rs. 250	099443	023200	090025	095556	053070	028304	010512	049716	012510
Rs. 250	087147	077953	029911	094876	051284	018264	094489	064776	005558
Rs. 250	086160	098099	093262	066912	050484	072656	072879	085499	087936

తిరిగి 1945 జనవరి 15-వ చీట్లు తీయబడుతాయి. చీట్లు తీసే సమయం, స్థలాన్ని ముందుగా ప్రకటిస్తారు. బహుమతీపత్రములవే మీ సొమ్మును పెట్టుబడిచేసి, రొక్కరూపంగా పెద్దమొత్తం బహుమతి లభించే అవకాశాన్ని పొందండి.

మధుమేహము

అతిమూత్రము

మూత్రపుచుడుకు, మంట, శుక్లస్రవము, పొడిదగ్గు, రక్తహీనత మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు

మాశతపుర కృష్ణాభ్రక భస్మం

శ్రేష్ఠమని కొనియాడబడుచున్నది. గర్భిణులుకూడ వాడవచ్చును. అనుపానము, పథ్యము మందుతో తెలుపబడును. 20 దినములకు 1 తులం రూ. 4/-.

చరకాశ్రమము, 92 పట్నంబజారు :: గుంటూరు.

లోకప్రసిద్ధిపొందిన

పి. వి. రాజన్ అండ్ కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు నస్యం

R. S. సుగంధ ముక్కుపొడి.

అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుము.

తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెని, అర్కోణం Arkonam, N. A. Dt

Edited, Printed & Published by S.Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.